విలేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily




సంపుటి : 4 | సంచిక :23 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | బుధవారం 17 జూన్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool

## మమత వర్గంతో చర్చించాకే

- టీఎంసీ రెబల్ ఎంపీల విలీనంపై స్పీకర్ నిర్ణయం!
- తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో ముదిరిన సంక్షోభం
- తాము ఎన్‌సీపీఐ పార్టీలో విలీనమైనట్లు ప్రకటించిన టీఎంసీ రెబల్ ఎంపీలు
- ఈ విషయంపై త్వరలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నిర్ణయం తీసుకునే ఛాన్స్



## వెలిగొండకు రూ. 905 కోట్లు అదనపు నిధులు

- ఈ నెలాఖరులోగా నిర్వాసితులకు పరిహారం
- క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు



డోర్నాల

ఈనెలాఖురులోగా సిఎం చంద్రబాబు చేతుల మీదుగా వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ పరిహారం అందిస్తాం అని జలవసరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. నల్లమలసాగర్ రిజర్వాయర్ లో నీళ్ళు నింపడానికి నిర్వాసితుల పునరావాసానికి అదనపు బడ్జెట్ లో రూ. 905 కోట్లు కేటాయించాం అని స్పష్టం చేశారు. మంగళవారం అధికారులతో కలసి డోర్నాల లో వెలిగొండ ప్రాజెక్టు జంట సొరంగాల్లోకి వెళ్ళి టన్నెల్ లైనింగ్, టన్నెల్ బోరింగ్ మెషిన్ తొలగింపు పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వెలిగొండ ప్రాజెక్టు లో హెడ్ రెగ్యులేటర్ల

వివరాలు 2లో..



## ఆధార్?ను కేవలం గుర్తింపు కార్డుగానే ఉపయోగించాలా?

- కేంద్రం, రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు
- ఆధార్‌ను కేవలం గుర్తింపు కార్డుగా మాత్రమే ఉపయోగించాలి
- పౌరసత్వ రుజువుగా వాడకూడదంటూ పిటిషన్

# భారత్‌కు ఎకనమిక్ పవర్ హౌస్‌గా ఏపీ



- రెండో నివాసంగా అమరావతిని ఎంచుకోండి
- సింగపూర్ పారిశ్రామికవేత్తలకు సీఎం చంద్రబాబు పిలుపు
- సింగపూర్ నిర్మాత లీ క్వాన్ యూ అంటే నాకు చాలా అభిమానం
- 3 దశాబ్దాలుగా సింగపూర్‌తో కలిసి పనిచేస్తున్నాం.

అమరావతి

భూమి, నీరు, మౌలిక వసతులు, అత్యుత్తమ పాలసీలతో పెట్టుబడులకు ఏపీ అత్యంత అనుకూల స్థానమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఏపీదే పేటెంట్ అని, పెట్టుబడులకు ఎంతో సురక్షితమని స్పష్టం చేశారు. ఈ ఏడాది విశాఖలో తలపెట్టిన పార్టనర్షిప్ సమ్మిట్‌కు సన్నాహకంగా సింగపూర్‌లో సీఐఐ నిర్వహించిన బిజినెస్ రోడ్ షోలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'సింగపూర్‌తో భారత్‌కు, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌కు మంచి సంబంధాలున్నాయి. సింగపూర్ నిర్మాత లీ

వివరాలు 2లో..



## నీట్ రీ-ఎగ్జామ్- పేపర్ లీక్ వదంతులను నమ్మొద్దు

- నకిలీ వెబ్‌సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ఆన్‌లైన్ ప్రచారాలను నమ్మవద్దు
- అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే ఫిర్యాదు చేయాలి
- నీట్ రీ ఎగ్జామ్ వేళ పలు సూచనలు చేసిన ఎన్‌టీఏ
- అందుబాటులో ఆన్‌లైన్ పోర్టల్

## ఫ్రాన్స్‌లో జీ7 సదస్సు.. కరచాలనం చేసుకున్న మోదీ, ట్రంప్

- ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 సదస్సుకు ప్రధాని మోదీ హాజరు
- హర్మూజ్ గుండా చమురు సరఫరా సులభతరమైందన్న ట్రంప్
- రష్యా చమురుపై త్వరలో మళ్లీ ఆంక్షలు విధిస్తామని వెల్లడి




## రేపు పిడుగులతో కూడిన వర్షం



- అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం
- మిగతా జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం

అమరావతి

తూర్పు విదర్భ, తెలంగాణ మీదుగా దక్షిణ కోస్తాంధ్ర వరకు ద్రోణి విస్తరించి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో రేపు పిడుగులతో కూడిన వర్షాలు, కొన్నిచోట్ల ఎండ ప్రభావం చూపే వాతావరణ పరిస్థితులు నెలకొన నున్నట్లు వెల్లడించారు. బుధవారం విజయనగ రం, మన్యం, అల్లూరి, పోలవరం, ఏలూరు, కష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో

వివరాలు 2లో..



## జవాబుదారీతనం అనే పరీక్షలో బీజేపీ ఫెయిల్

- ప్రధాన్ కచ్చితంగా రాజీనామా చేయాల్సిందే: ఖర్గే
- టెలిగ్రామ్‌ను బ్లాక్ చేయడం కాదు
- కోట్లాది మంది యువత భవిష్యత్తును బ్లాక్ చేసిన మంత్రిని తొలగించండి
- మోదీ ప్రభుత్వంపై ఖర్గే తీవ్ర విమర్శలు

# నేర నియంత్రణలో గణనీయ పురోగతి

- రెండేళ్లలో శాంతిభద్రతలు, మహిళా రక్షణ, డ్రగ్స్ నియంత్రణలో భేష్
- రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత
- శాంతిభద్రతల పరిరక్షణ అనేది కేవలం అధికార ప్రదర్శన కాదు
- ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునే బాధ్యతగా ప్రభుత్వం విశ్వసిస్తోంది



అమరావతి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గత రెండేళ్ల కాలంలో శాంతిభద్రతల పరిరక్షణ, మహిళల రక్షణ, డ్రగ్స్ నియంత్రణ, సైబర్ నేరాల అరికట్టడం, విపత్తుల నిర్వహణ, జైళ్ల సంస్కరణలు, పోలీసు సంక్షేమం వంటి అన్ని రంగాల్లో సమగ్ర సంస్కరణలను చేపట్టి విశేష ఫలితాలు సాధించిందని రాష్ట్ర హోం వ్యవహారాలు మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి అనిత వంగలపూడి తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాజకీయ ప్రయోజనాలకు పరిమితమైన వ్యవస్థలను ప్రజా సేవా దక్పథంతో పునర్నిర్మిస్తూ, ప్రజలకు జవాబుదారీగా పనిచేసే పరిపాలనా వ్యవస్థను ప్రభుత్వం నెలకొల్పిందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ అనేది కేవలం అధికార ప్రదర్శన కాదని, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునే బాధ్యతగా ప్రభుత్వం విశ్వసిస్తోందని ఆమె తెలిపారు. ప్రజల భాగస్వామ్యం, పోలీసు--ప్రజల సమన్వయం, సాంకేతికత వినియోగం, పారదర్శక పరిపాలన, వేగవంతమైన స్పందన,

వివరాలు 2లో..

# జగన్ కొత్త టీమ్...



**నెల్లూరు :** జగన్మోహన్ రెడ్డికి ఒక కోర్ టీం ఉంది. చాలా దగ్గరగా మెలిగే ఒక బృందం ఉంది. ఆయన చుట్టూ ఒక రక్షణ కవచంలా ఉంటుంది. ఆయన రాజకీయాల్లో యాక్టివ్ అయిన తర్వాత? వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత.. అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఈ కోర్ కమిటీ లో కీలక వ్యక్తులు చేరుతూ వచ్చారు. నాగేశ్వర్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడిగా ఉండేవారు. కృష్ణమోహన్ రెడ్డి ఓ ఎస్ డి గా వ్యవహరించేవారు. సీఎంగా మారిన తర్వాత ధనుంజయ రెడ్డి ఆయనకు వ్యక్తిగత కార్యదర్శిగా ఉండేవారు. సజ్జల రామకృష్ణారెడ్డి సలహాదారుడిగా మెలిగారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అయితే గట్టి మద్దతుదారుడిగా నిలిచారు. కానీ తాజాగా వీరందరినీ పక్కనపెట్టి కొత్త టీం ఏర్పాటు చేసుకునే పనిలో ఉన్నారట జగన్మోహన్ రెడ్డి. ఇటీవల జరిగిన పరిణామాలతో ఆయన కలత చెందారట. చుట్టూ వీరిని ఉంచుకొని రాజకీయాలు చేయలేనని భావించి.. కొత్త టీం ను రంగంలోకి దించేందుకు సిద్ధమయ్యారట.2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణ పరాజయంతో జగన్మోహన్ రెడ్డి చుట్టూ ఉన్న కోటరీ పై అనేక రకాల ఆరోపణలు వచ్చాయి. వారి తీరుతోనే పార్టీ నేతలకు అధినేతకు మధ్య గ్యాప్ వచ్చిందని విమర్శలు వచ్చాయి. అయితే వైసిపి అధికారంలో ఉన్నప్పుడే జగన్మోహన్ రెడ్డి చుట్టూ ఉన్న కోర్ టీం పై అనేక రకాల ఫిర్యాదులు ఉన్నాయి. కానీ అధికారంలో ఉన్నప్పుడు ఇవి సహజం అని చాలా లైట్ తీసుకున్నారు జగన్మోహన్ రెడ్డి. అటు అధికారం కోల్పోయిన తర్వాత కూడా ఈ కోర్ టీం కూటమి ప్రభుత్వానికి టార్గెట్ అయింది. అయితే తనకు అండగా నిలిచినందునే ప్రభుత్వం టార్గెట్ చేసిందని భావించారు జగన్మోహన్ రెడ్డి. కానీ ఎప్పుడైతే మద్యం కుంభకోణంలో నమ్మలేని నిజాలు బయటపడ్డాయో అప్పటినుంచి ఆలోచనలో పడ్డారు.సాధారణంగా అధికార పార్టీ అంటేనే అవినీతి అనేది ఉంటుంది. ఆ ఆరోపణలు కూడా వస్తుంటాయి. అదే మాదిరిగా తన చుట్టూ ఉన్న కోర్ టీం పై అవినీతి ఆరోపణలు వచ్చి ఉంటాయని జగన్మోహన్ రెడ్డి భావించారు. కానీ ఒక్కొక్కరి అక్రమ సంపాదనను ప్రత్యేక దర్యాప్తు బృందం బయటపెడుతోంది. మరోవైపు కేంద్ర సంస్థ ఈడీ సైతం వెల్లడిస్తోంది. తన వ్యక్తిగత సహాయకుడి వద్ద వందల కోట్ల రూపాయల ఆస్తులు బయటపడేసరికి జగన్ సైతం ఆశ్చర్యపోయారట. తాను ఎంతో నమ్మిన అధికారులుగా తన వద్ద పెట్టుకున్న వారు సైతం భారీగా పోగేసుకోవడాన్ని జగన్మోహన్ రెడ్డి గుర్తించారట. అయితే అత్యంత వీర విధేయుడుగా మెలిగిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అక్రమ సంపాదన చూసి ఆశ్చర్యపోయారట. సజ్జల రామకృష్ణారెడ్డి శిబిరం చేతికి మట్టి అంటకుండా చేసిన దోపిడీ గురించి తెలుసుకొని జగన్ బాధపడ్డారట. ఇంతకాలం ఇటువంటి వారిని చుట్టూ పెట్టుకున్నానా? అని బాధపడుతున్నారట. అందుకే కోర్ టీం మార్చాలన్న నిర్ణయానికి వచ్చారట.వచ్చే ఏడాది పాదయాత్రకు సిద్ధపడుతున్నారు జగన్మోహన్ రెడ్డి. ఆ సమయానికి తన చుట్టూ ఉన్న టీం ను మార్చే పనిలో ఉన్నారట. గతంలో విజయసాయిరెడ్డి ఉండేవారు. ఆయన సైతం బయటకు వెళ్లిపోయారు. అయితే ఇప్పుడు నమ్మకస్తులుగా భావించిన కోర్ టీం నట్టేట ముంచెయ్యడంతో జగన్ ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే జగన్ కొత్త టీం లో ఎవరు చేరుతారు అనేది ఇప్పుడు ప్రశ్నార్థకం. రకరకాల పేర్లు తెరపైకి వస్తున్నాయి. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో జగన్ కోర్ టీంలో ఎవరు చేరుతారు? అనే సందేహాలు కూడా ఉన్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# టీజీ వర్సెస్ బైరెడ్డి లేటెస్ట్ గా వెంకటేష్ ఎంట్రీ

**కర్నూలు :** కర్నూలు రాజకీయాలు వేడెక్కాయి. టీజీ భరత్, బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి మధ్య మొదలైన వివాదంలోకి టీజీ వెంకటేష్ ఎంట్రీ ఇచ్చారు. సిద్దార్థ్ రెడ్డి నోరు జాగ్రత్తగా పెట్టుకుని మాట్లాడాలంటూ టీజీ వెంకటేష్ పరోక్షంగా హెచ్చరించారు. ఆయన తాత తనకు బాగా పరిచయమని.. ఆ పరిచయంతోనే మంచిగా మాట్లాడేది నేర్చుకోమని చెప్తున్నానని సలహా ఇచ్చారు. ఇలాగే మాట్లాడితే తాము ఊరుకున్నా.. తమ కార్యకర్తలు నాలుక కట్ చేస్తారంటూ వార్నింగ్ ఇచ్చారు.రాయలసీమ రాజకీయాలు వేడెక్కాయి. వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డికి, టీజీ కుటుంబానికి మధ్యన మాటల యుద్ధం నడుస్తోంది, బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి వర్సెస్ టీజీ భరత్ గా మొదలైన కర్నూలు రాజకీయం.. ఇప్పుడు మరో టర్న్ తీసుకుంది. ఇందులోకి మంత్రి టీజీ భరత్ తండ్రి టీజీ వెంకటేష్ ఎంట్రీ ఇచ్చారు. టీజీ భరత్, బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి మధ్య మొదలైన ఈ సవాళ్లు- ప్రతి సవాళ్లలోకి టీజీ వెంకటేష్ ప్రవేశించారు. బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి పేరు ప్రస్తావించకుండానే స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎగిరెగిరి పడినవాళ్లంతా చల్లారిపోయారని.. మాటలు జాగ్రత్తగా మాట్లాడాలని టీజీ వెంకటేష్ హెచ్చరించారు. "కొంతమంది అప్పుడప్పుడూ ఎగిరిపడుతుంటారు. ఇటీవలే ఒకడు ఎగిరిపడ్డాడు. ఆ అబ్బాయికి సంవత్సరం కిందటే ఓసారి మాటల్లో చెప్పా. నీ పేరు అందరికీ తెలిసింది. భవిష్యత్తు బాగుంటుంది. జాగ్రత్తగా మాట్లాడి, నోరుపారేసుకోకుండా బాగా మాట్లాడేది నేర్చుకోమని చెప్పా. ఎక్కడో వారిపై ప్రేమ ఉండేది. ఎందుకంటే వాళ్ల తాత నాకు క్లోజ్. చాలా సంవత్సరాలు కలిసి మెలిసి ఉన్నాం. ఆ పరిచయాలతోనే చెప్పా. కుటుంబంలో నికృష్టుడు పుడుతుంటారు. మంచి కుటుంబాల్లోనూ దరిద్రులు పుడుతుంటారు. అలాంటి వారికి బుద్ధి చెప్పే విధానాలు వేరుగా ఉంటాయి. ఒకసారి, రెండుసార్లు, మూడుసార్లు ఇలా చూస్తాం."" రాయలసీమలో మీసాలు తిప్పుకున్నోళ్లంతా, మీసాలు దింపుకుని మాతో సహకరించారు. ఏదో వందమంది రౌడీలను వేసుకుని ఎగిరిపడుతున్నారు. ఆ పిల్లోడికి చెప్పేదొక్కటే. వాళ్లు 100 మందిని తెస్తే మేము వేయిమందిని తెస్తాం. వాళ్లు వేయిమందిని తెస్తే మేము పదివేల మందిని తేగలం.. 10 వేల మందిని తెస్తే.. లక్ష మందిని తెస్తాం. వాళ్లు లక్ష రూపాయలు ఖర్చుచేస్తే.. నేను కోటి రూపాయలు ఖర్చు చేయగలను. నోరు పారేసుకుంటే మేమేమీ చేయకపోయినా.. మా కార్యకర్తలు ఎవరో ఒకరు నాలుక కట్ చేస్తారు.. జాగ్రత్తగా ఉండాలి" అంటూ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డికి టీజీ వెంకటేష్ వార్నింగ్ ఇచ్చారు.కర్నూలు చెందిన సతీష్ అనే దళిత యువకుడు ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే సతీష్ కుటుంబానికి ఓ ఫార్మా కంపెనీ నుంచి డబ్బులు అందాయంటూ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి ఆరోపించటంతో ఈ వ్యవహారం మొదలైంది. సతీష్ కుటుంబానికి న్యాయం చేయాలని అడుగుతున్నందుకు అధికార పార్టీ తనను బెదిరిస్తోందన్న బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి.. ఈ క్రమంలోనే టీజీ భరత్ మీద అవినీతి ఆరోపణలు చేశారు. అయితే బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి ఆరోపణలను తీవ్రంగా ఖండించిన మంత్రి టీజీ భరత్.. సిద్ధార్థ్ రెడ్డిని జోకర్ అంటూ విమర్శించారు. సిద్ధార్థ్ రెడ్డి మీద పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. ఈ క్రమంలోనే ఈ వ్యవహారంలోకి ఎంట్రీ ఇచ్చిన టీజీ వెంకటేష్.. నోరు జాగ్రత్తగా పెట్టుకోవాలంటూ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డికి పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు

# దాడి వీరభద్రరావు దారెటు..

**విశాఖపట్టణం :** ఉమ్మడి విశాఖ జిల్లాలో తెలుగుదేశం పార్టీలో సీనియర్ మోస్ట్ లీడర్ గా దాడి వీరభద్రరావు ఉన్నారు. ఆయన 1985లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. అలా వరసగా నాలుగు సార్లు గెలిచి అనేక మంత్రిత్వ శాఖలను నిర్వహించిన దాడి 2007 నుంచి 2013 దాకా శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడిగా కూడా వ్యవహరించారు. అయితే ఆయన వైసీపీలోకి వెళ్ళడంతో ఆయన రాజకీయ జీవితం మీదనే కాకుండా కుమారుడి రాజకీయ భవిష్యత్తు మీద కూడా తీవ్ర ప్రభావం చూపిస్తోంది. తెలుగుదేశం పార్టీలో అయ్యన్నపాత్రుడితో సరిసమానంగా దాడి వీరభద్రరావు 1980, 1990 దశకంలో రాణించారు. ఇద్దరికీ మంత్రి పదవులు ఇచ్చి ఎన్టీఆర్ గౌరవించారు. అలాగే కీలక శాఖలను కూడా ఈ ఇద్దరు నేతలూ చూశారు. పూర్వాశ్రమంలో హిందీ మాస్టార్ గా పనిచేసిన దాడి అంటే ఎన్టీఆర్ కి ప్రత్యేకమైన అభిమానం ఉంది. అందుకే ఆయనకు కీలక స్థానం పార్టీలో కల్పించారు. ఇదిలా ఉంటే పార్టీ పదవులలో కూడా దాడికి ప్రముఖ స్థానం ఉంటూ వచ్చింది. అయితే ఆయన 2013లో తన ఎమ్మెల్సీ పదవిని రెన్యువల్ చేయలేదన్న కారణంతో టీడీపీని వీడారు. రాజకీయంగా అదే పెద్ద పొరపాటు అని ఆయన వర్గీయులు చెబుతున్నారు.అనకాపల్లిలో దాడి వీరభద్రరావు తన హవాను



దశాబ్దాల పాటు చాటుకుంటూ వచ్చారు. ఎపుడైతే ఆయన టీడీపీని వీడారో నాటి నుంచే ఆయన ప్రాభవం తగ్గుతూ వచ్చింది. వైసీపీలో కూడా సరైన అవకాశాలు దక్కలేదు. దాంతో 2024 ఎన్నికల ముందు తిరిగి టీడీపీలో దాడి వీరభద్రరావు చేరారు. అయితే ఆయన కుమారుడు దాడి రత్నాకర్ కి అనకాపల్లి టికెట్ ఆశించినా దక్కలేదు. అయితే 2029 ఎన్నికల మీదనే దాడి కుటుంబం ఆశలు పెట్టుకుంది అని అంటున్నారు.అయ్యన్నపాత్రుడు కుమారుడు విజయ్ కి రాజ్యసభ సభ్యత్వం ఇచ్చి వారసులకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా టీడీపీ సంకేతాలు పంపించింది. దాంతో దాడి లాంటి సీనియర్లలో కొత్త ఆశలు మొలకెత్తుతున్నాయని అంటున్నారు. తన వారసుడిని కూడా ఎమ్మెల్యేగా చూడాలని దాడి మాస్టారు ఆశ పడుతున్నారు. అనకాపల్లిలో టీడీపీ బలంగా ఉంది. ఇక దాడికి ప్రత్యేక వర్గం ఉంది. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల మీద ఫోకస్ పెట్టి దాడి కుటుంబం పనిచేస్తోంది. అయితే అనకాపల్లిలో టీడీపీకి ఎంతో మంది నాయకులు ఉన్నారు. టికెట్ కోసం భారీ పోటీ ఉంది. దాడి పార్టీని వీడాక చాలా మంది నాయకులు తయారయ్యారు. ఈ నేపథ్యంలో వారిని అందరినీ దాటుకుని అధినాయకత్వం మన్ననలు అందుకోవడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదని అంటున్నారు. ఇక పార్టీలో అవకాశాలు దక్కాలీ అంటే విధేయత కొలమానంగా చూస్తున్నారు.అలాగే పార్టీ కోసం కష్టించి పనిచేసే వారికే పట్టం కడుతున్నారు. మరి దాడి కుటుంబానికి న్యాయం జరుగుతుందా అన్నదే ఆయన అనుచరుల ఆలోచనగా ఉంది. మాస్టార్ రాజకీయ వారసత్వం కొనసాగాలని ఆయన అభిమానులు కోరుకుంటున్నప్పటికీ అనకాపల్లి టీడీపీ రాజకీయం మాత్రం అంత సానుకూలంగా లేదని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## భారత్‌కు ఎకనమిక్ పవర్ హౌస్‌గా ఏపీ

-మొదటిపేజీ తరువాయి

క్వాన్ యూ అంటే నాకు చాలా అభిమానం. 3 దశాబ్దాలుగా సింగపూర్‌తో కలిసి పనిచేస్తున్నాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్ షిప్‌నే నిర్మించాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత కొత్త రాజధాని నిర్మాణం కోసం సింగపూర్ మాస్టర్ ప్లాన్ తయారు చేసి ఇచ్చింది. బ్లూ, గ్రీన్ రాజధానిగా ఓ అద్భుతమైన బృహత్ ప్రణాళికను సింగపూర్ రూపొందించి అందించింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతితో పాటు రాష్ట్రంలోని పట్టణాల అభివృద్ధి తదితర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నాం. పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ప్రాంతం అని స్పష్టం చేస్తున్నా. సింగపూర్ పారిశ్రామిక వేత్తలు అమరావతిని, ఆంధ్రప్రదేశ్‌ను రెండో నివాసంగా ఎంచుకోవాలి.' అని అన్నారు. 'ఏపీలో పరిశ్రమలకు భూమి కేటాయింపు, అనుమతులను వేగంగా జారీ చేస్తున్నాం. ప్రపంచ దిగ్గజ స్టీల్ కంపెనీ అయిన ఆర్సెలార్ మిట్టల్‌కు అనతికాలంలోనే అన్ని అనుమతులు వేగంగా ఇచ్చాం. 2028 నాటికి ఆర్సెలార్ మిట్టల్ ఉత్పత్తి కూడా ప్రారంభించి ఏపీ నుంచి ఎగుమతులు చేస్తుంది. గూగుల్ క్లౌడ్ ఏఐ డేటా హబ్ కూడా ఏర్పాటు అవుతోంది. ఆ సంస్థకు గ్రీన్ ఎనర్జీని సరఫరా చేయాలని నిర్ణయించాం. పెట్టుబడులు వచ్చిన మరుక్షణం నుంచే పరిశ్రమలు ప్రారంభించేలా ఓ నిర్దిష్టమైన కాలవ్యవధిని నిర్ణయిస్తున్నాం. గూగుల్‌తో పాటు దాదాపు 10 గిగావాట్ల సామర్థ్యం ఉన్న డేటా సెంటర్లను వివిధ కంపెనీలు ఏర్పాటు చేయబోతున్నాయి. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కూడా రూ.7 వేల కోట్లతో శ్రీసిటీలో గహోపకరణాల తయారీ యూనిట్‌ను ప్రారంభించనుంది. నైపుణ్యం ఉన్న మానవ వనరులను తయారు చేసేందుకు ఆపరేషనల్ స్కిల్ యూనివర్సిటీనీ కూడా ఏర్పాటు చేస్తున్నాం. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీ విస్తతి పెరిగింది. దీని ఆధారంగానే నిర్ణయాలు ఉంటున్నాయి. ఏపీలోనూ అదే తరహాలో డేటా డ్రివెన్ నిర్ణయాలను తీసుకుని పౌరసేవల్ని అందిస్తున్నాం. వికసిత్ భారత్ 2047 స్వర్ణాంధ్ర 2047 విజన్ కు రూపకల్పన చేశాం. త్వరలోనే భారత ఎకనామిక్ పవర్ హౌస్‌గా ఆంధ్రప్రదేశ్ మారుతుంది. ప్రపంచ ఆర్థిక శక్తిగా భారత్ వేగంగా ఎదుగుతోంది. అమరావతిని ఎడ్యుకేషన్, నాలెడ్జ్ హబ్‌గా తయారు చేయటంతో పాటు దేశంలోని ప్రధాన నగరాలను కనెక్ట్ చేస్తాం. హైస్పీడ్ రైల్ నెట్వర్క్ కూడా అమరావతిని హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై లాంటి నగరాలను కనెక్టు చేస్తుంది. బ్లూ, గ్రీన్ సిటీగా అమరావతిని నిర్మించటం తోపాటు ఈవీల వినియోగం, గ్రీన్ ఎనర్జీని వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నాం. అమరావతిలోనే ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు 133 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ను ఏర్పాటు చేస్తున్నాయి అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మంత్రి పి.నారాయణ, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఈడీబీ సీఈఓ షన్మోహన్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు పిడుగులతో కూడిన వర్షం

-మొదటిపేజీ తరువాయి

కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈదురుగాలులు, ఉరుములతో వర్షం పడే సమయంలో ప్రజలు చెట్ల క్రింద,భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడొద్దని సూచించారు. వర్షపు గాలుల వల్ల ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపడి ఉంటే వాటిని గమనిస్తూ వీలైనంత దూరంగా ఉండాలన్నారు. ఆకాశం మేఘావతమై ఉరుములు వినిపించిన వెంటనే పొలాల్లో పనిచేసే రైతులు,శ్రామికులు, పశుకాపరులు మరింత అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. మరోవైపు ఎండ ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలని, గుండె సంబంధిత వ్యాదులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదని సూచించారు.

## నేర నియంత్రణలో గణనీయ పురోగతి

-మొదటిపేజీ తరువాయి

చట్టాలను కఠినంగా అమలు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యంత సురక్షిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. నేరం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, నేరం జరగకుండా ముందుగానే నిరోధించడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రజల భద్రత, మహిళల గౌరవం, యువత భవిష్యత్తు, సమాజ శాంతి కోసం రాజీపడకుండా తమ ప్రభుత్వం పనిచేస్తుందని అని మంత్రి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి సాంకేతిక పరిజ్ఞానం, సమర్థవంతమైన నిఘా వ్యవస్థలు, శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులు, అంతర్‌శాఖ సమన్వయాన్ని మెరుగుపర్చడం ద్వారా రాష్ట్రంలో మొత్తం నేరాల శాతం సుమారు 14.1 శాతం మేర తగ్గిందని మంత్రి తెలిపారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెరీ ?స ఆధారిత విశ్లేషణ, డిజిటల్ నిఘా వ్యవస్థల ద్వారా ఇన్విజిబుల్ పోలీసింగ్ ను అమలు చేస్తూ నేరాలను ముందుగానే గుర్తించి నిరోధించే దిశగా ప్రభుత్వం విజయవంతంగా ముందుకు అడుగులు వేసిందన్నారు. నేరస్థుల కదలికలను పర్యవేక్షించడం, ఆధారాలను వేగంగా సేకరించడం, విచారణలను వేగవంతం చేయడం ద్వారా శిక్షల శాతం పెరిగేలా చర్యలు చేపట్టబడుతున్నాయన్నారు. పోక్సో కేసులను ప్రభుత్వం అత్యంత సున్నితమైన అంశంగా పరిగణిస్తూ చిన్నారులపై లైంగిక నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని మంత్రి తెలిపారు. ప్రత్యేక దర్యాప్తు బందాలు, వేగవంతమైన ఫోరెన్సిక్ పరీక్షలు, ప్రత్యేక ప్రాసిక్యూషన్ వ్యవస్థ ఏర్పాటుతో పాటు బాధితులకు మానసిక, సామాజిక సహాయం అందించడం జరుగుచున్నదన్నారు. ఇప్పటివరకు 2,293 మంది చిన్నారులకు కౌన్సెలింగ్, పునరావాస సేవలు అందించబడ్డాయని తెలిపారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక వ్యూహాన్ని అమలు చేస్తోందన్నారు. సైబర్ వార్ రూమ్స్ ఏర్పాటు, బ్యాంకులు, టెలికాం సంస్థలతో సమన్వయం, 1930 సైబర్ హెల్ప్‌లైన్, ఆరీ లైన్ మోసాలపై రియల్ టైమ్ స్పందన వంటి చర్యల ఫలితంగా సుమారు ?247 కోట్ల ప్రజల సొమ్మును మోసగాళ్ల బారిన పడకుండా రక్షించడం జరిగిందన్నారు. సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు కూడా విస్తతంగా నిర్వహించబడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిజి మదుసూధన రెడ్డి, హోం శాఖ ప్రిన్సిఫల్ సెక్రటరీ కుమార విశ్వజిత్, ఎస్.పి.ఎఫ్. డిజి డా.త్రివిక్రమ వర్మ, హోం శాఖ స్పెషల్ సెక్రటరీ విజయకుమార్, ఈగల్ ఛీఫ్ ఐజి రవికష్ణ, ఐజిలు శ్రీకాంత్, రాజకుమారి, విపత్తుల నిర్వహణ శాఖ ఎండి ప్రకర్ జైన్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ వెంకట రమణ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## వెలిగొండకు రూ. 905 కోట్లు అదనపు నిధులు

-మొదటిపేజీ తరువాయి

రిటైనింగ్ వాల్, వింగ్స్, రిటర్న్ పనులు పూర్తి చేశాం అని తెలిపిన మంత్రి నిమ్మల కొల్లంవాగు నుండి 1 టిఎంసి నీరు టన్నెల్స్ లోకి చేరేలా 1.80లక్షల క్యూబిక్ మీటర్ల కు గానూ, ఇప్పటికి 58 వేల క్యూబిక్ మీటర్ల మక్ తొలగించాం అని, అదేవిధంగా టన్నెల్--1 లో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న 1. 20 లక్షల క్యూబిక్ మీటర్ల మక్ తొలగింపు పనులలో ఇప్పటికి 40 వేల క్యూబిక్ మీటర్లు తొలగించాం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 20 నెలలో టన్నెల్--2లో 7 కి.మీ లైనింగ్ కి గానూ, 5.5 కి.మీ లైనింగ్ పనులు పూర్తి చేశాం అని, మిగిలిన 1.5 కి.మీ లైనింగ్, జూలై చివరి నాటికి పూర్తి చేసేలా పనులు జరుగుతు న్నాయి స్పష్టం చేశారు. 5 ఏళ్ళ వైసిపి పాలనలో హైకోర్టు ఆదేశాలతో టన్నెల్--2 లో చిక్కుకు పోయిన టన్నెల్ బోరింగ్ మెషిన్ వెలికితీత పనులు చేపట్టి, మొత్తం 7 కంపారటట్మంట్ లలో ఇప్పటికి 3 కంపార్ట్ మెంట్లు బయటకు తీసుకొచ్చాం అని టన్నెల్ బోరింగ్ మెషిన్ లో క్లిష్టమైన హెడ్ ను అక్కికక్కడే టన్నెల్ లోనే పూడ్చిపెట్ట దానికి అవకాశాలు పరిశీలిస్తున్నాం అని పేర్కొన్నారు. ఫీడర్ కెనాల్ లో 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ పనులు, జనవరిలో ప్రారంభించి నేటికి 5 నెలల్లో పూర్తి చేశాం అని తెలిపిన మంత్రి నిమ్మల, నత్తనడకన సాగుతున్న 21 కి.మీ లైనింగ్ పనులు వేగవంతం చేయాలని అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. మెంథా తుఫాన్ కారణంగా ఫీడర్ కెనాల్ లో పడిన భారీ గండికి సిసి వాల్ నిర్మించి పూర్తి చేయబోతున్నాం అని అన్నారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తో పాటు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, యర్రగొండపాలెం టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు, జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, వెలిగొండ ప్రాజెక్ట్ సీఈ రమేష్ బాబు, ఎస్.ఈ అబూతలేం, మరియు ఇతర ఉన్నతాధికారులు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు

# అధికారులతో అనకాపల్లి ఎంపీ వరుస సమీక్షా సమావేశాలు.

## వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించిన ఎంపీ.





**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 16:** ఎంపీ క్యాంపు కార్యాలయంలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డా. సీఎం రమేష్ మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో వరుస సమీక్షా సమావేశాలు నిర్వహించారు. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్ ప్రాజెక్టులు, భవిష్యత్ మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన అంశాల పై బీఎస్ఎన్ఎల్, రైల్వే, రెవెన్యూ, ఎన్‌హెచ్ఏఐ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ల ఏర్పాటు, నెట్‌వర్క్ విస్తరణ పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎటువంటి అంతరాయం లేకుండా పూర్తి స్థాయి మొబైల్ నెట్‌వర్క్ అందుబాటు లోకి వచ్చేలా అవసర మైన చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అదే విధంగా అనకాపల్లి నుంచి రాజమండ్రి దివాన్ చెరువు వరకు ప్రతిపాదిత సిక్స్-లేన్ జాతీయ రహదారి ప్రాజెక్టు పై ఎన్‌హెచ్ఏఐ అధికారులు, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ప్రాజెక్టు అలైన్ మెంట్ కు సంబంధించిన వివరాలను అధికారులు ఎంపీకి వివరించగా, భూ సేకరణ, నిర్మాణ పనులు, ప్రాజెక్టు అమలు వేగవంతం పై పలు కీలక అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. రైల్వే శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో లక్ష్మీదేవిపేట ఆర్‌యూబీ నిర్మాణానికి సంబంధించిన పురోగతిని సమీక్షించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కృషి చేయాలని సూచించారు. అదే విధంగా జిల్లాలో ప్రతిపాదిత ఆర్ఓబీలు, ఆర్‌యూబీలు నిర్మాణాలకు అవసర మైన భూ సేకరణ, భూ స్వాధీన ప్రక్రియల పై అనకాపల్లి ఆర్డీవో షేక్ ఆయేషా, నర్సీపట్నం ఆర్డీవో వి వి రమణ తో పాటు రెవెన్యూ అధికారుల నుంచి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ అనుమతులు వేగంగా పొందేలా చర్యలు తీసుకుని, పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులను త్వరలోనే పూర్తి చేసేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.

# రైతులకు నాణ్య మైన విత్తనాలు, ఎరువులు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.



**బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.**

**పుట్టపర్తి, పెన్ సత్తా, జూన్ 16:** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో రెండేళ్ల సుపరిపాలన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం లోని అన్ని శాఖల్లో అభివృద్ధి వేగంగా జరుగుతోందని మంత్రి పేర్కొన్నారు. గతంలో శ్రీకృష్ణదేవరాయలు చెరువులను తవ్విస్తే, వాటికి నీటిని అందించి రాయలసీమను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు చంద్రబాబు నాయుడేనని ఆమె కొనియాడారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం రూ. లక్ష కోట్ల నిధులను కేటాయించిందని ఆమె వెల్లడించారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు లబ్ధి చేకూరుస్తూ, డ్రిప్, స్ప్రింక్లర్లు, వ్యవసాయ పనిముట్లు అందజేస్తోందని తెలిపారు. ప్రస్తుతం వర్షాలు కురిసి వ్యవసాయ పనులు ప్రారంభ మైన నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాణ్య మైన వేరుశనగ విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో నాణ్యతలేని విత్తనాల పై వచ్చిన ఫిర్యాదులకు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో దాదాపు 72 వేల హెక్టార్లలో వేరుశనగ సాగు అవసరం ఉండగా, ఇప్పటికే 15 వేల హెక్టార్లకు సరిపడా విత్తనాలను పంపిణీ చేశామని పేర్కొన్నారు. మిగిలిన రైతులకు కూడా ఎలాంటి కొరత లేకుండా సకాలంలో విత్తనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఉపాధి, సంపద, పరిశ్రమల సృష్టి కోసం ఐటీ శాఖ మంత్రి లోకేష్ దేశ, విదేశాల్లో పర్యటిస్తూ భారీ పెట్టుబడులను ఆకర్షిస్తున్నారని తెలిపారు. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. ఈ సమావేశంలో ఎంపీ బీకే పార్థసారథి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తదితర ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రాష్టానికి వెన్నుపోటు దారుడు జగనే మంత్రి సవిత.

- ఏపీకి భవిష్యత్తు కూటమితోనే.
- గర్వపడేలా సీఎం చంద్రబాబు రెండేళ్ల పాలన.
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం.
- రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నాం.
- గ్రామాల్లో సైతం భారీ ఎత్తున రోడ్ల నిర్మాణం.
- వైసీపీ హయాంలో నిద్రపోయిన పీఆర్ శాఖ.
- అభివృద్ధిపై దమ్ముంటే చర్చకు రావాలి.
- జగన్ కు, వైసీపీ నాయకులకు మంత్రి సవిత సవాల్.



**పుట్టపర్తి, పెన్ సత్తా, జూన్ 16 :** ఒక్క ఛాన్స్ అంటూ అధికారం లోకి వచ్చిన జగన్ రాష్ట్రంలో విధ్వంస పాలనతో ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసి చరిత్రలో వెన్నుపోటు దారుడిగా నిలిచిపోయారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత విమర్శించారు. కూటమి ప్రభుత్వం తోనే ఏపీ ప్రజల భవిష్యత్తుకు భరోసా లభిస్తోందని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అభివృద్ధి పైనా, గత పాలనలో జరిగిన విధ్వంసం పైనా చర్చకు సిద్ధమని వైసీపీ నాయకులకు మంత్రి సవిత సవాల్ విసిరారు. పుట్టపర్తిలో మంగళవారం నిర్వహించిన రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, పరిటాల సునీత, కంది కుంట వెంకట ప్రసాద్, పల్లె సింధూర రెడ్డి, ఎంపీ బీకే పార్థసారథి , జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పరిటాల శ్రీరామ్, తిప్పేస్వామి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేరుస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సీఎం చంద్రబాబు నాయుడు ఏపీని దేశం లోనే అగ్రగామిగా నిలబెట్టడానికి రేయింబవళ్లు కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రస్తుతం దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో అత్యధిక శాతం ఏపీకే తరలొస్తున్నాయన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలుచేస్తూనే, రాజధాని అమరావతిని, పోలవరం ప్రాజెక్టు పనులను కూడా పూర్తి చేస్తున్నారన్నారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం -2 పథకాలతో పాటు అధికారం లోకి రాగానే పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు తమ ప్రభుత్వం పెంచిందన్నారు. కూటమిలో ఉన్న పార్టీల కార్యకర్తలు గర్వపడేలా రెండేళ్ల పాలన సాగిందని మంత్రి సవిత తెలిపారు. జగన్ అతిపెద్ద వెన్నుపోటుదారుడు ఒక్క ఛాన్స్ అంటూ అధికారం లోకి వచ్చిన జగన్ విధ్వంస పాలన చేశారని మంత్రి సవిత మండిపడ్డారు. అమ్మఒడి, పెన్షన్ల పెంపు పేరుతో ప్రజలను జగన్ వెన్నుపోటు పొడిచారన్నారు. 2019 ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి, వాటిని అమలు చేయడంలో జగన్ రెడ్డి విఫలమయ్యారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే సూపర్ సిక్స్ పథకాల అమలుకు ప్రాధాన్యమిచ్చిందన్నారు. బీసీ సంక్షేమ శాఖ తరఫున గతంలో కూడా అమలు చేయని ఎన్నో పథకాలను అమలు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ప్రభుత్వ విద్యా సంస్థలతో పాటు హాస్టళ్లు, గురుకులాల్లో ఇటీవల విడుదలైన టెన్త్, ఇంటర్ లో అత్యుత్తమ ఫలితాలు వచ్చాయన్నారు. వైసీపీ, కూటమి ప్రభుత్వాల అభివృద్ధిపై చర్చకు రావాలని జగన్ కు మంత్రి సవిత సవాల్ విసిరారు. ఏ శాఖ పై నైనా, రాష్ట్రంలో ఏ నియోజక వర్గంలో నైనా చేపట్టిన అభివృద్ధి పై చర్చకు సిద్ధంగా ఉన్నామని ఆమె స్పష్టంచేశారు. ఆనాడు మీ పీఆర్ శాఖ నిద్రపోయిందా..?. రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగుల పెట్టడంలో మంత్రి నారా లోకేష్ కాలి గోటుకు కూడా జగన్ గాని, ఆయన పార్టీ నాయకులుగాని సరిపోరని మంత్రి సవిత అన్నారు. 2014-19 లో రాష్ట్రంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా నారా లోకేష్ గ్రామాల్లో విస్తృతంగా రహదారులు నిర్మించారన్నారు. ప్రస్తుతం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పీఆర్ మంత్రిగా పంచాయతీల్లో రోడ్లు నిర్మిస్తున్నారన్నారు. 2019-24 మధ్య ఒక్క రోడ్డు కూడా వేయలేదన్నారు. ఆనాడు ప్రభుత్వంలో పీఆర్ శాఖ నిద్రపోయిందా..? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత రాష్ట్రంలో అన్ని గ్రామాల్లోనూ, పంచాయతీల్లోనూ బీటీ, సిమ్మెంట్ రోడ్లను విస్తృతంగా చేపట్టామన్నారు. కూటమి పాలనతోనే రాష్ట్రాభివృద్ధి అని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. కూటమిలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో జరిగే ఏ ఎన్నికల్లోనైనా కూటమి మద్దతుదారులే గెలవాలని మంత్రి సవిత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీ, ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మోదీ దీర్ఘాయుష్షు, దేశాభివృద్ధి కోసం నూకాలమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన ఎం.పీ





**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 16:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుదీర్ఘకాలం దేశానికి ప్రధానమంత్రిగా సేవలందిస్తూ భారతదేశ చరిత్రలో విశిష్ట నాయకుడిగా నిలిచారని, భగవంతుని ఆశీస్సులతో ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ బీజేపీ నాయకులతో కలిసి నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గోత్రనామాలతో ఆయన ఆరోగ్యం, దీర్ఘాయుష్షు, దేశాభివృద్ధి కోసం ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అలాగే రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం ప్రజలకు మరింత మెరుగైన పరిపాలన అందించాలని ప్రార్థించారు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో గత 12 సంవత్సరాల పాలనలో దేశం అనేక రంగాల్లో విశేష అభివృద్ధి సాధించి, పురోగతి పథంలో దూసుకెళ్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నూకాలమ్మ అమ్మవారి ఆశీస్సులతో భారతదేశం ప్రపంచ వేదిక పై మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి పౌరునికి అందాలని, ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా జీవించాలని ప్రత్యేక ప్రార్ధనలు చేసినట్లు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎం.పీ సిఎం రమేష్,





**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 16:** ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) ఎంతో అండగా నిలుస్తోందని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ అన్నారు. మంగళవారం అనకాపల్లి ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం రూ. 8,16,086 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు ఆయన అందజేశారు. అనారోగ్యం, ప్రమాదాలు, ఇతర అత్యవసర వైద్య అవసరాల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ అవసర మైన సహాయాన్ని అందిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అర్హులైన బాధిత కుటుంబాలకు సకాలంలో ఆర్థిక సహాయం అందడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. లబ్ధిదారులు తమకు అందిన సహాయానికి కూటమి ప్రభుత్వానికి పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# యువత భవిష్యత్తుకు డ్రగ్స్ శాపం.

**అనకాపల్లిలో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన ర్యాలీ.**

**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 16:** సమాజంలో మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించి, యువతను వ్యసనాలకు దూరం చేయడమే లక్ష్యంగా అనకాపల్లి జిల్లా పోలీసు యంత్రాంగం, జిల్లా ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ?జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అనకాపల్లి సబ్ డివిజన్ అదనపు ఎస్పీ ఎం.శ్రావణి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియం వద్ద ప్రారంభ మైన ఈ భారీ ర్యాలీ, పట్టణ ప్రధాన వీధుల గుండా సాగుతూ ఫోర్ రోడ్ జంక్షన్ వరకు చేరుకుంది.

?ఈ కార్యక్రమంలో అనకాపల్లి మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఈ.శ్రీనివాసులు, టౌన్ సీఐ ప్రేమ కుమార్, సీఐలు వెంకట నారాయణ, అశోక్ కుమార్, గోవింద రావు, ఎస్సై శ్రీనివాస రావు లతో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది స్వయంగా పాల్గొన్నారు. ఎన్టీఆర్ స్టేడియం నుండి ఫోర్ రోడ్ జంక్షన్ వరకు సాగిన ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో ప్రజలు, యువత, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్న దృశ్యాలు డ్రోన్ కెమెరాలలో అద్భుతంగా నిక్షిప్తమయ్యాయి. ర్యాలీలో పాల్గొన్న ప్రతినిధులు, పోలీస్ అధికారులు చేతుల్లో విభిన్నమైన అవగాహన బ్యానర్లను ప్రదర్శించారు.

మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. డ్రగ్స్ రహిత సమాజం - సంక్షేమానికి సంకేతం, డ్రగ్స్ రహిత




దిశగా ఆంధ్రాప్రదేశ్, డ్రగ్స్ వద్దు, చదువే ముద్దు, సే నో టు డ్రగ్స్ - ఎస్ టూ లైఫ్ అనే అనకాపల్లి జిల్లా పోలీసుల ప్రత్యేక నినాదాలతో కూడిన బ్యానర్లు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ?అలాగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని అనకాపల్లి జిల్లాకు చెందిన 'యోగాపథం' ప్రతినిధులు కూడా ఈ ర్యాలీలో చురుగ్గా పాల్గొని, ఆరోగ్యకర మైన జీవనశైలి పై అవగాహన కల్పించారు. ?ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. మత్తు పదార్థాల బారిన పడి బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని యువతకు పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని కోరారు. వ్యసనాల నుంచి విముక్తి పొందడానికి జిల్లా ఆసుపత్రిలోని విముక్తి కేంద్రాన్ని (టోల్ ఫ్రీ నెంబర్: 1972) సంప్రదించవచ్చని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# విద్యార్థిని, విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, పెన్నులు వితరణ





**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 16:** గరపాలెంశతకం పట్టు కనకదుర్గ అమ్మవారి ఆలయ శాశ్విత చైర్మన్, ప్రముఖ నిర్మాత కాంగ్రేగుల నాయుడు భాగ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో తమ సొంత నిధులతో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా జీవీఎంసీ అప్పర్ ప్రైమరీ స్కూల్, పల్లపు వీధి అంగన్వాడి కేంద్రం 50 మంది విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు సందర్భంగా పునర్ ప్రారంభించిన సందర్భంగా విద్య సంవత్సరం సరిపడ్డ పలకలు, పుస్తకలు, పెన్నులు, పెన్సిల్లు, స్కేలు, అన్నదానం, మొదలు వాటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు, గౌరీ పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు, మేడమాంబ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ.

- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ అభిశిక్త్ కిషోర్.
- డిఈవోలు, ఎంఈవోలకు స్పష్టమైన ఆదేశాలు.
- కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేసిన జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల.

**విశాఖపట్నం, పెన్ సత్తా, జూన్ 16:** విశాఖపట్నం జిల్లాలో ఉన్న అర్హులైన జర్నలిస్టుల పిల్లలందరికి 50 శాతం పీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ మేరకు మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఈ ఉత్తర్వులను విడుదల చేశారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రతీ ఏటా ప్రయివేటు స్కూల్స్ తో పాటు పలు కళాశాలల్లోనూ ఫీజు రాయితీ కల్పిస్తున్నారు. ప్రత్యేకంగా ప్రయివేటు స్కూల్స్ యాజమాన్యాలు జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుంది. ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు స్కూలు ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్, ఏపి స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ లుజిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ను కలిసి



విజ్ఞప్తి చేయడం జరిగింది. దీంతో జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను విడుదల చేశారు. ఈ మేరకు అన్ని ప్రయివేటు స్కూల్స్ విధిగా జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలని స్పష్ట మైన ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఇందుకు సంబంధించి డిఇవోలు, ఎంఈవోలకు కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తాజాగా జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం అన్ని ప్రయివేట్ స్కూల్స్ యదాతథంగా జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి , ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు కోరారు. అలాగే తాము కోరిన వెంటనే ఉత్తర్వులు జారీ చేసినందుకు జిల్లా కలెక్టర్ కు వీరు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు వీరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో

ఫెడరేషన్ కార్యదర్శి జి శ్రీనివాస్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి రవికుమార్, ఉపాధ్యక్షులు శివ ప్రసాద్ నగేష్, కృష్ణమూర్తి, బ్రాడ్ కాస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు ఈశ్వరరావు, మదన్, స్మాల్ పేపర్స్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్మోహన్, శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు బొబ్బర్ ప్రసాద్, ఆనంద్, అరుణ్ భాస్కర్, రాజశేఖర్, చంద్రశేఖర్, సత్యనారాయణ, అప్పల నాయుడు, భాస్కర్, డిఎన్ఎస్ రెడ్డి, సతీష్, కృష్ణమూర్తి నాయుడు, రమేష్, గౌతమ్, వినయ్,, రమణ, సింహాద్రి పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభ మైన సురభి నాటకోత్సవాలు







**విశాఖపట్నం, పెన్ సత్తా, జూన్ 16:** విశాఖ లో సురభి నాటకోత్సవాలు ఘనంగా మొదలయ్యాయి. కళాభారతి వేదికగా మంగళవారం సాయంత్రం ఐదు రోజుల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. వేడుకలను కళాభారతి కార్యదర్శి రాంబాబు, ప్రముఖ సామాజికవేత్త చెరువు రామకోటయ్య, నగర మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, లీడర్ పత్రిక అధినేత రమణ మూర్తి, ఉత్తరాంధ్ర కళాకారుల సంఘం కార్యదర్శి వంకాయల మారుతి ప్రసాద్, జీవీఎంసీ కార్మిక నాయకులు వామన రావు ప్రారంభించారు. ఈ వేడుకలో రంగస్థలం నటులు రచయిత కొరిటాల ప్రభాకర రావు, నటులు మేడ మస్తాన్ రెడ్డి, బ్రహ్మకుమారి రమక్క, బాదంగీర్ సాయి సతీమణి హైమావతి, కార్యక్రమ నిర్వాహకురాలు శివ జ్యోతి, నాటకాల ప్రదర్శిస్తున్న భానోదయ నాట్యమండలి అధ్యక్షులు ఆర్. నాగబాబు, కార్యదర్శి ఆర్. కోటేశ్వరరావు , సమన్వయకర్త భాను ప్రసాద్, ఉపాధ్యక్షుడు మధుసూదనరావు పాల్గొన్నారు. వ్యాఖ్యాతగా సీనియర్ జర్నలిస్ట్ ఎన్ నాగేశ్వర రావు వ్యవహరించారు. మొదటి ప్రదర్శిత నాటక వృత్తాంతం: హిరణ్యకశ్యప అనే రాక్షస రాజు తన సోదరుడు హిరణ్యాక్షుడిని చంపిన విష్ణువును చంపాలని అనుకుంటాడు. హిరణ్యకశ్యపుడు బ్రహ్మదేవుడి నుండి భిన్నమైన వరం పొందాడు, అతను పగలు లేదా రాత్రి కాదు, భూమి పై లేదా నీటిలో లేదా గాలిలో ఏ ఆయుధంతో, ఏ మానవుడు లేదా జంతువుచే చంపబడడు. అటువంటి శక్తివంత మైన వరం సహాయంతో, అతను స్వర్గానికి చెందిన దేవేంద్రుడిని ఓడించి, అష్టదిక్పాలకులను (దిక్కుల ఎనిమిది మంది సంరక్షకులు) తన సేవకులుగా చేసి, తనను తాను దేవుడిగా ప్రచారం చేసుకున్నాడు. నారద మహర్షి జోక్యంతో. హిర్జ్యకశ్యపుని కుమారుడు పూర్వజన్మ జ్ఞానము మరియు విష్ణువు పట్ల భక్తితో జన్మించాడు. హిరణ్యకశ్యపుడు తన కుమారుడిని విష్ణువు భక్తికి దూరం చేయడానికి ప్రయత్నిస్తాడు.

హిరణ్యకశ్యపుడు తన కొడుకును ప్రేమతో మొదటగా ప్రయత్నిస్తాడు. అతను విఫలమైనప్పుడు, అతను భయంకర మైన శిక్షలతో ప్రయత్నిస్తాడు. ప్రహ్లాదుడిని కొండపై నుండి విసిరి, అగ్నిలోకి నెట్టారు, సముద్రాలలో విసిరివేయబడతారు, హింసాత్మక ఏనుగుల ముందు విసిరివేయబడతారు, వేలాడదీయబడతారు మరియు విషపూరితం చేస్తారు. కానీ ప్రహ్లాదుడు విష్ణువు అనుగ్రహంతో అన్ని శిక్షల నుండి బయటపడుతూనే ఉన్నాడు. అనేక శిక్షల తర్వాత కూడా, ప్రహ్లాదుడు విష్ణువు పట్ల తన భక్తిని వదులుకోవడానికి నిరాకరించాడు. ఒకరోజు, తన కుమారుడితో వాదనలతో అస్వస్థతకు గురై, హిరణ్యకశ్యపుడు తన కొడుకు ప్రహ్లాదుని ఎదుర్కొనేంత ధైర్యం ఉంటే విష్ణువును చూపించమని అడుగుతాడు. శ్రీమహావిష్ణువు సర్వవ్యాపి కాబట్టి ఎక్కడైనా, ప్రతిచోటా కనిపిస్తాడని ప్రహ్లాదుడు భిన్నమైన పద్ధతిలో ఆధారపడతాడు. కోపోద్రిక్తుడైన హిరణ్యకశ్యపుడు ప్రహ్లాదుని తన స్వామిని ఒక స్తంభంలో చూపించమని బలవంతం చేసి, తన గదతో దానిని బద్దలు కొట్టాడు. విరిగిన స్తంభం నుండి, అద్భుతంగా, నరసింహావతార, మానవ - సింహం అవతారం బయటకు వస్తుంది. నరసింహుడు హిరణ్యకశ్యపుడిని ఎత్తుకుని, సూర్యాస్తమయం సమయంలో, రాజును తన ఒడిలో గుమ్మంపై ఉంచి, హిరణ్యకశ్యపుని కడుపులోకి తన గోళ్ళతో చంపాడు. ఇది ప్రదర్శన కథ సారాంశం.

# దివ్యాంగులు ఉచిత కృత్రిమ చేతుల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి.

- 'చేయూత' శిబిరం వాల్ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్.
- ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో మూడు జిల్లాల్లో ఉచిత శిబిరాలు కలెక్టర్ విజయకృష్ణన్.




**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 16 :** కృత్రిమ చేతులు అవసర మైన బాధితుల కోసం నిర్వహించబోయే 'చేయూత' ఉచిత పంపిణీ శిబిరాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఈ శిబిరానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆమె చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ విజయనగరం జిల్లా రెడ్ క్రాస్ కమిటీ, రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 'ఎల్.ఎన్.4 ప్రాజెక్టు' కింద ఈ ఉచిత కృత్రిమ చేతుల పంపిణీ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం లోని మూడు ప్రధాన కేంద్రాలలో ఈ క్రింది ఆగస్టు 2 గుంటూరు జిల్లా, ఆగస్టు 23 న విజయనగరం జిల్లా, సెప్టెంబర్ 6 అనంతపురం జిల్లాలలో శిబిరాలు జరగనున్నాయని వెల్లడించారు. గుంటూరు, విజయనగరం, అనంతపురం జిల్లాల పరిధి లోని కృత్రిమ చేతులు అవసర మైన బాధితులు ఈ శిబిరాలకు హాజరై, ఉచితంగా చేతులను పొందవచ్చని సూచించారు. ఈ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి. సురేష్, వైస్ చైర్మన్ పి. కృష్ణరాజు, కోశాధికారి రాజేశ్వర ప్రసాద్, కమిటీ సభ్యులు బి. గౌరీపతి మాస్టర్, పి. వీరభద్ర ఉన్నారు.

# రూ.28.50 కోట్ల క్రీడా మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి సుందరపు




**యలమంచిలి, పెన్ సత్తా, జూన్ 16:** నియోజకవర్గంలో రూ.28.50 కోట్ల క్రీడా మౌలిక సదుపాయాల ఏర్పాటుకు సానుకూల చర్యలు తీసుకోవాలి అని భారత క్రీడా ప్రాధికార సంస్థ డీజీ ని కోరిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్.

యలమంచిలి నియోజకవర్గం లోని యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు గ్రామీణ, తీర ప్రాంత క్రీడాకారులకు అంతర్జాతీయ ప్రమాణాల క్రీడా సదుపాయాలు అందుబాటు లోకి తీసుకురావాలనే లక్ష్యంతో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ న్యూ దిల్లీలో భారత క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఏఐ) డైరెక్టర్ జనరల్ శ్రీ హరి రంజన్ రావు ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యలమంచిలి నియోజకవర్గం లోని అచ్యుతాపురం మండలం దిబ్బపాలెం గ్రామంలో క్రీడా మౌలిక సదుపాయాల కొరత కారణంగా స్థానిక క్రీడాకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. క్రీడలను ప్రోత్సహించడం, యువతను ఆరోగ్యవంత మైన జీవనశైలి వైపు మళ్లించడం, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ఆధునిక క్రీడా వసతులు అత్యవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో క్రీడా ప్రాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ (శాఫ్) ద్వారా ఖేలో ఇండియా పథకం కింద ఆన్‌లైన్ ఎండిఎస్డి పోర్టల్‌లో సమర్పించిన నాలుగు ప్రధాన క్రీడా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు మొత్తం రూ.28.50 కోట్ల అంచనా వ్యయానికి కేంద్ర ప్రభుత్వం తక్షణ పరిపాలనా అనుమతులు మంజూరు చేసి, అవసర మైన నిధులను విడుదల చేయాలని కోరారు. ఈ ప్రాజెక్టులు అమలు లోకి వస్తే యలమంచిలి నియోజకవర్గమే కాకుండా మొత్తం అనకాపల్లి జిల్లా సమగ్ర క్రీడా కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని, వేలాది మంది యువ క్రీడాకారులకు అత్యాధునిక శిక్షణా సదుపాయాలు అందుబాటు లోకి వస్తాయని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తెలిపారు.

వినతిపత్రాన్ని స్వీకరించిన భారత క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ జనరల్ శ్రీ హరి రంజన్ రావు ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

# ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను ప్రారంభించనున్న జిల్లా కలెక్టర్ అంకిత్.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, జూన్ 16,**రైతులు ఇంటి వద్ద నుంచే యూరియాను ముందస్తుగా బుక్ చేసుకునే సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ను జిల్లా కలెక్టర్ అంకిత్ రేపు ప్రారంభించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ఒక ప్రకటన లో తెలిపారు.

ఈ యాప్ ద్వారా రైతులు తమ మొబైల్ ఫోన్‌లోనే యూరియా అవసరాన్ని నమోదు చేసి ముందస్తుగా బుక్ చేసుకోవచ్చని, బుకింగ్ అనంతరం జారీ అయ్యే బుకింగ్ ఐడీ ఆధారంగా సమీప ఎరువుల విక్రయ కేంద్రంలో యూరియాను పొందవచ్చని తెలిపారు.

ఎరువుల పంపిణీలో పారదర్శకత పెంపొందించడం తో పాటు రైతులకు సకాలంలో యూరియా అందించడమే ఈ యాప్ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. జిల్లాలోని రైతులందరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు కోరారు.

# డంపింగ్ యార్డు ప్రతిపాదన రద్దు చేయాలని మంత్రికి వినతి..



**రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్మెట్, పెన్ సత్తా, జూన్ 16** అబ్దుల్లాపూర్మెట్ మండలం బండరావిరాల ప్రాంతంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డు ఏర్పాటును వెంటనే రద్దు చేయాలని కోరుతూ బాధిత గ్రామాల ప్రజాప్రతినిధులు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోమటిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పచ్చని ప్రకృతి, వ్యవసాయ ఆధారిత జీవన విధానంతో విరాజిల్లుతున్న తమ ప్రాంతంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తే పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల భవిష్యత్తు, భూగర్భ జలాల పరిరక్షణ దృష్ట్యా ఈ ప్రతిపాదనను పూర్తిగా ఉపసంహరించుకోవాలని మంత్రిని కోరారు. ఈ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి, బండరావిరాల ప్రాంతంలో డంపింగ్ యార్డు ఏర్పాటు నిర్ణయాన్ని రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తమ ప్రాంతాన్ని కాలుష్య రహితంగా కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హృదయాన్ని హత్తుకునే పోలీసుల సేవ

**వరంగల్ సిటీ బ్యూరో**
**పెన్ సత్తా, జూన్ 16**



వరంగల్ గిర్మాజిపేట ప్రాంతానికి చెందిన 6 సంవత్సరాల చిన్నారి ఇంటి నుండి తప్పిపోయి కనిపించకుండా పోయింది. ములుగు రోడ్డులో ఆ చిన్నారిని మా దీజూ అధికారి గుర్తించారు. చిన్నారి తన వివరాలను చెప్పలేకపోవడంతో, దీజూ కానిస్టేబుల్ నరేష్ ప్రత్యేక చొరవ తీసుకుని ఆమె నివాసాన్ని గుర్తించి కుటుంబ సభ్యులను సంప్రదించారు.
ా× జెడ్. రాజేందర్ సమక్షంలో చిన్నారిని ఆమె తల్లికి సురక్షితంగా అప్పగించారు. తమ బిడ్డను క్షేమంగా అప్పగించినందుకు చిన్నారి తల్లి పోలీసు అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి సేవలను అభినందించారు.
చిన్నారిని సురక్షితంగా కుటుంబ సభ్యులకు చేరవేసిన కానిస్టేబుల్ నరేష్ , ా× జెడ్. రాజేందర్. వీరికి మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు అధికారులందరికీ అభినందనలు. తెలియజేసిన కుటుంబ సభ్యులు మరియు ప్రజలు
"ప్రజల భద్రతే పోలీసుల ధ్యేయం"

# ఓ సిటీ క్యాంపు కార్యాలయంలో విజ్ఞప్తులు,వినతులను స్వీకరించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



**వరంగల్ సిటీ బ్యూరో. పెన్ సత్తా, జూన్ 16** ఈరోజు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వరంగల్ ఓ సిటీ లోని క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ కొండా మురళీధర్ రావు అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ఏ సమస్యలున్నా ప్రజలు తనను సంప్రదించవచ్చని ప్రజలకు స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం దిశగా అధికారుల నుంచి సరైన స్పందన లేని పక్షంలో తనకు తెలియజేయాలని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగారని అన్ని అర్హతలు ఉన్న నాటి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చినాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని ఈ సందర్భంగా తెలిపారు. వరంగల్ నగరాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో. అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతామని కొండా. మురళీధర్ రావు. తెలిపారు. ప్రతి యొక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎవరు కూడా నిరాశ చెందవలసిన అవసరం లేదని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని కొండ మురళి మురళీధర్ రావు తెలిపారు. ప్రజలు ఏ సమస్యలు ఉన్న పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చని కొండా మురళీధర్ రావు. ప్రజలకు స్పష్టం చేశారు.

# యువతే దేశ భవిష్యత్తు: మల్కా కొమురయ్య..





- 33 జిల్లాల ఇంటర్ టాపర్లకు ఘన సన్మానం..
- పల్లవి ఇంజినీరింగ్ కళాశాలలో "ఎక్సలెన్స్ అవార్డ్స్--2026" వైభవంగా..

**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, పెన్ సత్తా, జూన్ 16** యువతలో ప్రతిభను ప్రోత్సహించి, ఉన్నత లక్ష్యాల సాధనకు స్ఫూర్తినివ్వాలనే ఉద్దేశంతో పల్లవి ఇంజినీరింగ్ కళాశాల (పిఈసి), తెలంగాణ పీపుల్స్ వాయిస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "ఎక్సలెన్స్ అవార్డ్స్--2026" మరియు అకాడెమిక్ మెరిట్ సత్కార సభ ఘనంగా జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన 256 మంది విద్యార్థులను ఈ సందర్భంగా అవార్డులు, మెడల్స్‌తో సత్కరించారు. హైదరాబాద్ కుంట్లూర్‌లోని పల్లవి ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్, శాసన మండలి సభ్యుడు మల్కా కొమురయ్య, తెలంగాణ పీపుల్స్ వాయిస్ అధ్యక్షుడు కలం మధుసూదన్ రెడ్డి, బీఐఎస్ తెలంగాణ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గాంధారి ప్రభాకర్, తెలంగాణ హైకోర్టు న్యాయవాది కలం జనార్ధన్ రెడ్డి, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త వై. వెంకటేశ్వరరావు, రచయిత, మోటివేషనల్ స్పీకర్ అకెళ్ల రాఘవేంద్ర, హార్టికల్చర్ అధికారి బి. మంగా, కళాశాల అడ్వైజర్ ప్రొఫెసర్ ఎస్.జి.ఎస్. మూర్తి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మల్కా నవీన్ కుమార్, మేనేజ్‌మెంట్ ప్రతినిధి బీరెల్లి కమలాకర్‌తో పాటు పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, మీడియా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మల్కా కొమురయ్య, భారతదేశం ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఒకటిగా నిలుస్తోందని పేర్కొన్నారు. యువశక్తి, మేధోసంపత్తి, గొప్ప సంస్కృతి భారతదేశ బలాలని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్నారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ కేవలం కష్టపడటమే కాకుండా "స్మార్ట్ వర్క్" ద్వారా విజయాలను అందుకోవాలని సూచించారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సందేశాన్ని గుర్తుచేస్తూ, పెద్ద కలలు కనాలని, వాటిని నిజం చేసుకునేందుకు అంకితభావంతో కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. వ్యక్తిగత విజయాలతో పాటు సమాజం, రాష్ట్రం, దేశ అభివృద్ధిలోనూ తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.

**ప్రతిభకు గుర్తింపు యువతకు ప్రేరణ**

తెలంగాణ పీపుల్స్ వాయిస్ అధ్యక్షుడు కలం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతిభను గుర్తించి గౌరవించడం ద్వారా యువతలో ఉన్నత విలువలు, సామాజిక బాధ్యత, ఉత్తమత సాధన పట్ల మరింత ఆసక్తి పెరుగుతుందని అన్నారు. తెలంగాణ హైకోర్టు న్యాయవాది కలం జనార్ధన్ రెడ్డి క్రమశిక్షణ, నైతిక విలువలు, పట్టుదలే వ్యక్తిగత మరియు వృత్తిపరమైన విజయాలకు పునాదులని విద్యార్థులకు వివరించారు.

**అకెళ్ల రాఘవేంద్ర ప్రేరణాత్మక సందేశం**

కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ప్రముఖ రచయిత, మోటివేషనల్ స్పీకర్ అకెళ్ల రాఘవేంద్ర యువతలోని అపార సామర్థ్యాన్ని వెలికితీసేలా ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. లక్ష్యసాధనలో దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ ఎంత ముఖ్యమో తన అనుభవాల ద్వారా వివరించి విద్యార్థులను ఉత్తేజపరిచారు. ప్రతి విద్యార్థి సమాజానికి ఆదర్శంగా నిలిచే నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించారు.

**భావి నాయకత్వానికి బాటలు**

విద్యా ప్రతిభను గుర్తించి సత్కరించడంతో పాటు, యువతలో ఉత్తమతను ప్రోత్సహించి భావి నాయకత్వాన్ని తీర్చిదిద్దాలనే సంకల్పానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు, ప్రముఖుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ సభ విజయవంతం కావడంలో కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక మరియు బోధనేతర సిబ్బంది విశేష కృషి చేశారు.

# నాగోల్ సర్కిల్‌లో రెచ్చిపోతున్న అక్రమ నిర్మాణాలు..

**అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం..**
**ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి..**



**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, పెన్ సత్తా, జూన్ 16:** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎల్‌బీనగర్ జోన్, నాగోల్ సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. అనుమతులు లేకుండానే భారీ షెడ్లు, బహుళ అంతస్తుల భవనాలు నిర్మించబడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.
పెద్దఅంబర్‌పేట్‌లో ఓ ఫుడ్ కోర్ట్ వెనుక ప్రాంతంలో, అలాగే హైదరాబాద్ -- విజయవాడ జాతీయ రహదారి పక్కన ఓ భారీ షెడ్ నిర్మాణం ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్మాణాలు పూర్తయ్యాక వాటిని వాణిజ్య సముదాయాలు, షాపులుగా మార్చి అద్దెలకు ఇస్తూ లక్షల రూపాయల ఆదాయం పొందుతున్నారని, దీనివల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కోల్పోతున్నట్లు చెబుతున్నారు.

**అగ్నిప్రమాదాల ముప్పు.. ప్రజల ప్రాణాలతో చెలగాటం**

నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న షెడ్లు, భవనాల కారణంగా అగ్నిప్రమాదాల ప్రమాదం పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా చోటుచేసుకున్న అగ్నిప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నప్పటికీ, అధికారులు మాత్రం ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదని విమర్శిస్తున్నారు. జీవనోపాధి కోసం నగరానికి వచ్చిన కార్మికులు, వ్యాపారులు ఇటువంటి ప్రమాదకర నిర్మాణాల్లో పనిచేస్తూ ప్రాణాలను పణంగా పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఫిర్యాదులు చేస్తే చర్యలకన్నా వసూళ్లకే ప్రాధాన్యత?**

అక్రమ నిర్మాణాల విషయాన్ని స్థానికులు కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని ఆరోపిస్తున్నారు. "మీరు ఫిర్యాదు చేయండి... మేం వసూళ్లు చేసుకుంటాం" అన్నట్టుగా వ్యవహారం సాగుతోందని ఫిర్యాదుదారులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. పేరుకే తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ అవి కేవలం తూతూమంత్రంగానే మిగులుతున్నాయని, నోటీసులు జారీ చేయడం తప్ప నిర్మాణాలను నిలిపివేసే చర్యలు కనిపించడం లేదని అంటున్నారు.

**పర్యవేక్షణ లోపమా.. అవినీతి నీడా?**

అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం, క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరుపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం, అవినీతి ఆరోపణల నేపథ్యంలో నిర్మాణదారులు నిబంధనలను బేఖాతరు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫలితంగా జీహెచ్ఎంసీ ఆదాయానికి భారీగా గండి పడటంతో పాటు నగర ప్రణాళికకు కూడా విఘాతం కలుగుతోందని స్థానికులు పేర్కొంటున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించాలంటున్న ప్రజలు**

నాగోల్ సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు వెంటనే ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు చేపడుతున్న వారిపైనా, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపైనా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేదంటే అక్రమ నిర్మాణాల వ్యవహారం మరింత విస్తరించి ప్రజల భద్రత, ప్రభుత్వ ఆదాయానికి తీవ్ర నష్టం కలిగించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.


# వరంగల్ భద్రకాళి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట రెండో రోజు పూజలు దిగ్విజయంగా సాగినాయి



**వరంగల్ సిటీ పెన్ సత్తా, జూన్ 16** వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళి దేవస్థానంలో అనగా దివి: 17-06-2026 బుధవారం రోజున పుష్పగిరి పీఠాధిపతులు శ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామివారి చేతుల మీదుగా తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ఆలయ ధర్మకర్తలు, భక్తులు, దాతలు అందరి సమక్షంలో ఉదయం గం॥ 08-36 ని॥లకు ఎంతో వైభవంగా ప్రతిష్ఠించబడబోయే ఆలయ ధ్వజస్తంభానికి ఈ రోజు ధాన్యాదివాసం, ఫల, పుష్ప, శయ్యాది వాసాలు అంగరంగ వైభవంగా జరిగాయి.
ఉదయం నుండి సాయంకాలం వరకు ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు అధ్వర్యవమున అనేక మంది వేదపండితులు, ఋత్విక్కులతో వరంగల్ మహానగర సుప్రసిద్ధి ఆగమ శాస్త్ర పండితులు బ్రహ్మశ్రీ గణేశ ఆత్రేయ శర్మ క్రతువు నిర్వహించే విధానం భక్తులకు ఒక అనిర్వచనీయమైన అనుభూతిని కలిగించింది. మూడు గంటల పాటు పలు విధములైన హటరీమాలు, అభిషేకాలు భక్తులను పరవశింపజేసింది. తీవ్రమైన ఎండను కూడా లెక్కజేయకుండా ఈ క్రతువులో భక్తులు మునిగిపోవడం చూపరులను ఆశ్చర్యచకితులను చేసింది. ఉదయం 10 గంటలకు మొదలైన కార్యక్రమం 2 గంటల వరకు జరుపబడి పూర్తికాగానే జరువబడిన నవనవిధి పూర్తయ్యేంతవరకు భక్తులకు సమయం తెలియలేదు. అనంతరం ప్రసాదం స్వీకరించి వెళ్ళారు. మళ్ళీ ఈ క్రతువును దర్శించడానికి సాయంకాలం గం॥ 04-00ల వరకే దేవస్థానం వద్ద భక్తులు గుమికూడారు. సాయంకాలం గం॥ 07-00లకు ధాన్యాదివాసం, ఫల, పుష్ప, శయ్యాది వాసములు అన్ని జరుపబడి నీరాజన మంత్రపుష్పములు, మహాప్రసాద వితరణతో ఈ రోజు కార్యక్రమం పూర్తయింది. రేపు ఉదయం గం॥ 06-00లకు మళ్ళీ ఈ ధ్వజస్తంభక్రతువు ప్రారంభమౌతుంది. గం॥08-36 ని॥లకు ధ్వజస్తంభ ప్రతిష్ఠ. భక్తులు ఈ ధ్వజస్తంభం ప్రతిష్ఠా నిమిత్తం ఆరోహణ జరుగుతుండటం దర్శించడం వల్ల ఒక మహా పుణ్యాన్ని ప్రజలు పొందుతారని అర్చకులు తెలిపారు. ఈ రోజు కార్యక్రమంలో దాతలు శ్రీ భారతి వెంకటేశ్వర్లు, గోపాల విజయ్కుమార్, పుప్పాల శివశంకర్, మూల రాంమూర్తి, బొమ్మగాని కృష్ణమూర్తి, పురం సతీష్కుమార్లతో పాటు దేవాలయ చైర్మన్ డా॥ బి. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు శ్రీయుతులు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, శ్రీమతి మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, గాండ్ల స్రవంతి, తొగరు క్రాంతికుమార్, అనంతుల శ్రీనివాస్ తదితరులతో పాటు అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

# మమత వర్గంతో చర్చించాకే

టీఎంసీ పార్టీ రెబల్ ఎంపీలు తాము నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో (ఎన్‌సీపీఐ) విలీనమయ్యామని, తమకు లోక్‌సభలో ప్రత్యేకంగా సీట్లు కేటాయించాలని స్పీకర్ ఓం బిర్లాను కోరిన నేపథ్యంలో ఆయన నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. తిరుగుబాటు చేసిన 20 మంది తృణమూల్ కాంగ్రెస్ ఎంపీల స్థితిగతులను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పరిశీలిస్తున్నారని, రెండు వర్గాల వాదనలు విన్న తర్వాతే నిర్ణయం తీసుకుంటారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే లోక్‌సభ స్పీకర్ కార్యాలయం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ఎంపీల బృందానికి అధికారిక సమావేశం కోసం ఆహ్వానిస్తూ ఈ-మెయిల్ పంపిందని స్పష్టం చేశాయి. తిరుగుబాటు వర్గం కోరిన విలీన అభ్యర్థనపై, పార్టీ అధికారిక నాయకత్వంతో చర్చించిన తర్వాతే స్పీకర్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని వెల్లడించాయి. కాగా, టీఎంసీ లోక్‌సభ సభ్యుల బృందంలో అధికారికంగా చీలిక ఏర్పడిన నేపథ్యంలో ఈ పరిణామం జరిగింది. నేషనలిస్ట్ సిటిజెన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో విలీనమయ్యామని ఇటీవలే తిరుగుబాటు టీఎంసీ ఎంపీలు ప్రకటించారు. తమకు ప్రత్యేక సీట్లు కేటాయించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి విజ్ఞప్తి చేశారు. తమకు తృణమూల్ మొత్తం ఎంపీల్లో 2/3వంతుకు మించి మెజారిటీ ఉందన్నారు. అందుకే ముందడుగు వేస్తున్నామని, ప్రధాని మోదీ నాయకత్వంలోని ఎన్‌డీఏతో కలిసి దేశం కోసం పని చేస్తామని వివరించారు. ఈ పరిణామంపై టీఎంసీ ఎంపీ కీర్తి ఆజాద్ స్పందించారు. ఈ చర్యను తప్పుదోవ పట్టించేది, అప్రజాస్వామికమని మండిపడ్డారు. టీఎంసీ పార్టీ పూర్తిగా మమతా బెనర్జీ



నాయకత్వంలోనే ఉందని స్పష్టం చేశారు. పార్లమెంటరీ స్థాయిలో అసలు ఉనికి లేని పార్టీలో టీఎంసీ రెబల్ ఎంపీలు ఎలా విలీనం అవుతారు? అని ప్రశ్నించారు. పదవుల కోసం రెబల్ ఎంపీలు తమలో తాము కొట్లాడుకుంటున్నారని ఆరోపించారు.

**'మమతదే టీఎంసీ పార్టీ'**

"నిజమైన తృణమూల్ కాంగ్రెస్ పార్టీ మమతా బెనర్జీదే. టీఎంసీ మమతదేనని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు రాసిన లేఖలో స్పష్టంగా పేర్కొన్నాం. 20 మంది తిరుగుబాటు టీఎంసీ ఎంపీలు స్పీకర్‌కు ఇచ్చిన లేఖ తప్పుదోవ పట్టించేలా ఉంది. తిరుగుబాటు ఎంపీల బృందం వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనిచేస్తోంది. ఇప్పటికే వారిలో అంతర్గత విభేదాలు తలెత్తాయి. ఎవరు మంత్రి కావాలనే విషయంలో ఆ ద్రోహుల (తిరుగుబాటు టీఎంసీ ఎంపీలనుద్దేశించి) మధ్య వివాదం నెలకొంది. రెబల్ ఎంపీలు విలీనం అయిన పార్టీ(నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా)కి పార్లమెంట్‌లో ఎలాంటి ప్రాతినిధ్యం లేదు, అది గుర్తింపు లేని, రిజిస్టర్ కాని పార్టీ. దానికి ఎలాంటి ఉనికి లేదు. ఆ పార్టీలో తిరుగుబాటు టీఎంసీ ఎంపీల విలీనం ప్రజాస్వామ్యబద్ధం కాదు. " అని కీర్తి ఆజాద్ తెలిపారు.

**వార్తల్లో నిలిచిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా**

ఏమాత్రం పేరు ప్రఖ్యాతులు లేని నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ ఒక్కసారిగా వార్తల్లో నిలిచింది. అందుకు ప్రధాన కారణం తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నుంచి 20 మంది తిరుగుబాటు ఎంపీలు అందులో విలీనం కావాలని నిర్ణయించుకోవడమే. ఈ పార్టీకి ఎంపీ, ఎమ్మెల్యేలు గానీ లేరు. కాగా, 2023లో జరిగిన త్రిపుర శాసనసభ ఎన్నికల్లో నాలుగు స్థానాల్లో నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా బరిలోకి దిగింది. పార్టీ ఫిరాయింపులు చేసే వారిని తిరస్కరించాలన్న నినాదంతో ఆ పార్టీ ఎన్నికల ప్రచారం చేసింది. పోటీ చేసిన మూడు స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులకు నోటా కంటే తక్కువ ఓట్లు రావడం గమనార్హం. నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ అధ్యక్షుడిగా బంగాల్‌కు చెందిన ఉట్టియ కుందు ప్రస్తుతం సేవలందిస్తున్నారు. అయితే తృణమూల్ కాంగ్రెస్ తిరుగుబాటు ఎంపీలు చేసిన ప్రతిపాదనకు స్పీకర్ ఓంబిర్లా ఆమోదముద్ర వేస్తే లోక్‌సభలో నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా ఐదో పెద్ద పార్టీగా నిలుస్తుంది. ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ తొమ్మిదో స్థానానికి పడిపోతుంది.

# జవాబుదారీతనం అనే పరీక్షలో బీజేపీ ఫెయిల్

పేపర్ల లీకేజీ, పరీక్షల అక్రమాలు జరిగినప్పటికీ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోవడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం తీవ్ర విమర్శలు చేశారు. సదరు మంత్రిని రాజీనామా చేయమని కోరకపోవడం ద్వారా మోదీ సర్కార్ జవాబుదారీతనం అనే పరీక్షలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. జూన్ 21న జరగనున్న నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామ్?కు ముందు టెలిగ్రామ్ మెసేజింగ్ యాప్‌పై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించడాన్ని కూడా ఆయన ఎక్స్ వేదికగా తప్పుపట్టారు. "నీట్ రీ-టెస్ట్ కోసం మోదీ సర్కార్ టెలిగ్రామ్ యాప్‌ను తాత్కాలికంగా బ్లాక్ చేసింది. కానీ కోట్లాది మంది యువత భవిష్యత్తును బ్లాక్ చేసిన తమ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని రాజీనామాను ప్రధాని మోదీ కోరాలి. దేశంలోని చైతన్యవంతులైన యువత కేవలం ఒక్కటే డిమాండ్ చేస్తున్నారు. అదే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా. ఇది జవాబుదారీతనానికి మొదటి పరీక్షగా మారింది. దురదృష్టవశాత్తు బీజేపీ ఈ పరీక్షలో పూర్తిగా విఫలమైంది."

**మాఫియాను రక్షించే ప్రయత్నం!**

"భారత వైమానిక దళాన్ని రంగంలోకి దించడం, టెలిగ్రామ్‌ను బ్లాక్ చేయడం లేదా పేపర్ లీక్? మాఫియాను రక్షించేందుకు చిన్న చేపలను పట్టుకోవడం- ఇవన్నీ మోదీ ప్రభుత్వం చేయాల్సి వస్తోంది. ఎందుకంటే గత 10 ఏళ్లలో 90 పేపర్ లీక్‌లు జరిగాయి. ఈ మోసం, అవినీతి వల్ల 9 కోట్ల మంది యువత నష్టపోతున్నారు. ఈ ప్రభుత్వం తన వైఫల్యాలను ఇంకెంత కాలం కప్పిపుచ్చుకుంటుంది" అని ఖర్గే



ప్రశ్నించారు. పరీక్షల్లో జరిగిన అక్రమాల వల్ల దాదాపు అరడజను మంది యువకులు ప్రాణాలు తీసుకున్నారని ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు. "మోదీ ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు. తమ పిల్లలను రిక్రూట్‌మెంట్ పరీక్షలకు సిద్ధం చేసేందుకు భారీగా అప్పులు చేసిన ఎంతో మంది తల్లిదండ్రులు ఉన్నారు. తీరా చూస్తే, ఒకదాని తర్వాత ఒకటిగా నీట్, ఎస్ఎస్‌సీ, యూజీసీ-నెట్, సీయూఈటీ, ఇతర పరీక్షల పేపర్లు లీక్ అవుతున్నాయి" అని ఖర్గే విమర్శించారు. "పరిస్థితి ఎంత వరకు వచ్చిందంటే, సీబీఎస్?ఈ ఫలితాల్లో ఎంత మోసం జరిగిందంటే, ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ ప్రభుత్వ తీరును బట్టబయలు చేశారు. ఇక ఇప్పుడు అత్యంత విశ్వసనీయతకు చిహ్నంగా భావించే యూపీఎస్?సీ పరీక్ష కూడా ఆరోపణల పరిధిలోకి వచ్చింది" అని ఖర్గే ఆరోపించారు.

**రాహుల్ గాంధీ విద్యార్థి సదస్సులు**

పేపర్ లీకేజీ, పరీక్షల అక్రమాల నేపథ్యంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ మొదటి నుంచి డిమాండ్ చేస్తోంది. మరోవైపు ఈ విషయంలో మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థి లోకాన్ని ఏకం చేసే ప్రయత్నాల్లో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జూన్ 17 నుంచి రాజస్థాన్?లోని కోటా నుంచి దేశవ్యాప్తంగా విద్యార్థి సదస్సులు నిర్వహించనున్నారు.

**ప్రతి ఒక్కరూ విద్యార్థులకు అండగా నిలవాలి: ప్రియాంక గాంధీ**

పేపర్ లీకేజ్, పరీక్షల అక్రమాల వల్ల నష్టపోయిన విద్యార్థులకు కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ తన సంఘీభావాన్ని ప్రకటించారు. ప్రభుత్వ పదవుల్లో ఉన్నవారు విద్యార్థులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలను, ఆవేదనను అర్థం చేసుకోవాలని ఆమె అన్నారు. "ప్రజా బాధ్యత కలిగిన మనమందరం విద్యార్థులకు అండగా నిలబడాలి. వారు ఎలాంటి ఇబ్బందులు, బాధలు అనుభవిస్తున్నారో అర్థం చేసుకోవాలి. ఇక్కడ ప్రతి పేపరూ లీక్? అవుతోంది. వారి తల్లిదండ్రులు అప్పులు చేస్తున్నారు. ఈ సమస్య ఏదో ఒక చోట, ఒకరికి మాత్రమే జరిగింది కాదు. ఇది తక్షణం పరిష్కరించాల్సిన ఒక లోతైన వ్యవస్థాగత సమస్య. మనం కచ్చితంగా మార్పు తీసుకురావాలి." విద్యార్థుల్లో నమ్మకాన్ని పునరుద్ధరించడానికి, పదేపదే జరుగుతున్న పరీక్షల అక్రమాలు, లీకేజీల వల్ల వారి తల్లిదండ్రుల కష్టార్జితం వృథా కాకుండా చూడడానికి పరీక్షల విధానంలో సమగ్ర మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని ప్రియాంక గాంధీ నొక్కిచెప్పారు.

# నీట్ రీ-ఎగ్జామ్ పేపర్ లీక్ వదంతులను నమ్మొద్దు

నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామ్‌కు సమయం దగ్గరపడుతున్న తరుణంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) అలర్ట్ జారీ చేసింది. ప్రశ్నా పత్రాల లీకేజీ వదంతులను నమ్మవద్దని విద్యార్థులను సూచించింది. అలాగే, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే ఫిర్యాదు చేయాలని అభ్యర్థులను, వారి తల్లిదండ్రులను కోరింది. నకిలీ వెబ్‌సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అలాగే, మోసపూరిత ప్రచారాలకు అడ్డుకట్ట వేయడానికి ఎన్‌టీఏ ఒక ప్రత్యేకమైన ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా ఎవరైనా ఎగ్జామ్ ప్రశ్నాపత్రాలు ఇస్తామని డబ్బులు అడిగినా, లేదా లీక్ అయిందని తప్పుడు ప్రచారం చేసినా నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొంది. అటువంటి మోసగాళ్లపై సైబర్ క్రైమ్ పోలీసుల సహాయంతో కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్‌టీఏ హెచ్చరించింది.

**ఆన్‌లైన్ మోసాలపై నిఘా**

ఇదిలా ఉండగా, నీట్ రీ ఎగ్జామ్‌లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసేందుకు అధికారులు అన్ని రకాలు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే ఆన్‌లైన్ మోసాలపై పర్యవేక్షణను కఠినతరం చేశారు. నీట్ పరీక్షా పత్రాలు తమ వద్ద ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తూ, అభ్యర్థులను మోసం చేయడానికి కొన్ని మోసపూరిత ముఠాలు, సోషల్ మీడియా ఖాతాల ద్వారా ప్రయత్నిస్తున్నాయని ఎన్‌టీఏ తెలిపింది. అయితే, పరీక్షకు ముందే ప్రశ్నపత్రం ఎవరికీ అందుబాటులో ఉండదని, పేపర్ తయారీ, నిల్వ, రవాణా వంటి ప్రక్రియల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సంస్థ మరోసారి స్పష్టం చేసింది.

**అందుబాటులో అడ్మిట్ కార్డులు**

ఇక, నీట్ అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్ ప్రక్రియ ప్రారంభమైంది. వెబ్‌సైట్ ప్రారంభమైన మొదటి 24 గంటల్లోనే 10 లక్షల



మందికి పైగా అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకున్నారని ఎన్‌టీఏ పేర్కొంది. కొన్నిచోట్ల డౌన్‌లోడ్ లింక్ సరిగ్గా పనిచేయకపోవడం వల్ల అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిసింది. అయితే, సాంకేతిక సమస్యలు, సర్వర్‌పై అధిక భారం కారణంగానే ఈ సమస్య తలెత్తినట్లు ఎన్‌టీఏ తెలిపింది. సమస్యలను పరిష్కరించే దిశగా తమ బృందం పనిచేస్తుందని పేర్కొంది.

మరోవైపు, రీఫండ్ విషయంలోనూ అభ్యర్థులకు ఎన్?టీఏ పలు సూచనలు చేసింది. అడ్మిట్ కార్డును డౌన్‌లోడ్ చేసుకునే ముందు, తమ బ్యాంక్ ఖాతా వివరాలను సరిచూసుకోవాలని అభ్యర్థులకు సూచించింది. కాగా, దేశవ్యాప్తంగా జూన్ 21న నీట్ రీ ఎగ్జామ్ జరగనుంది. దాదాపు 23 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకానున్నారు.

**15 నిమిషాల పొడగింపు**

ఇక, పరీక్ష నియమావళిలో ఎన్?టీఏ కొన్ని మార్పులు చేసింది. విద్యార్థుల సౌకర్యార్థం పరీక్షా సమయాన్ని మరో 15 నిమిషాలు పొడగిస్తున్నట్లు ఇటీవల ప్రకటించింది. పరీక్ష ప్రారంభానికి ముందు, తర్వాత ఇన్విజిలేషన్? ప్రక్రియకు పెంచిన సమయం ఉపయోగపడుతుందని తెలిపింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల 15 నిమిషాల వరకు పరీక్ష జరగనున్నట్లు పేర్కొంది. అయితే, అభ్యర్థుల నుంచి అభిప్రాయాలు సేకరించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ పేర్కొంది. వీటితోపాటు ప్రశ్నపత్రం బుక్‌లెట్‌లో రఫ్ వర్క్‌కోసం కేటాయించిన పేజీల సంఖ్యను, రెండు నుంచి నాలుగుకు పెంచినట్లు తెలిపింది. విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ప్రశ్నాపత్రం మొదట్లో, చివర్లో రెండేసి రఫ్ పేపర్లను అందుబాటులో ఉంచినట్లు వెల్లడించింది.

**టెలిగ్రామ్‌పై ఆంక్షలు**

మరోవైపు, ఆన్‌లైన్ మోసాలకు అడ్డుకట్టవేయాలనే లక్ష్యంతో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో టెలిగ్రామ్ యాక్సెస్‌ను జూన్ 22 వరకు తాత్కాలికంగా ఆంక్షలు విధించినట్లు పేర్కొంది. ఎన్‌టీఏ సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, నీట్ రీ ఎగ్జామ్?కు ముందు తప్పుడు ప్రచారాలు, వ్యవస్థీకృత మోసాల నెట్‌వర్క్‌లను నిరోధించడానికి ఈ చర్య తీసుకున్నట్లు ఏజెన్సీ తెలిపింది.

## ఆధార్‌ను కేవలం గుర్తింపు కార్డుగానే ఉపయోగించాలా?

యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ జారీ చేసే ఆధార్ కార్డులను పౌరసత్వం, స్థానికత, నివాస చిరునామా రుజువులుగా ఉపయోగిస్తూ దుర్వినియోగం చేస్తున్నారని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. మంగళవారం విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్పందనను కోరింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి.మోహన్‌లతో కూడిన ధర్మాసనం, అడ్వకేట్ అశ్విని కుమార్ ఉపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్‌పై కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. అలాగే ఈ పిటిషన్‌ను ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఇలాంటి ఇతర కేసులతో జత చేసింది. ఆధార్‌ను కేవలం గుర్తింపు కార్డుగా ఉపయోగించేలా పరిమితం చేయాలని పిటిషనర్ అశ్విని కుమార్ ఉపాధ్యాయ కోరారు. దీనిని పౌరసత్వం, స్థానికత, చిరునామా, పుట్టిన తేదీకి రుజువుగా వాడకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ఎన్నికల సంఘానికి కూడా తగిన ఆదేశాలు ఇవ్వాలని సుప్రీం కోర్టును కోరారు. న్యాయవాది అశ్వినీ దూబే ద్వారా ఈ పిటిషన్?ను సర్వోన్నత న్యాయస్థానంలో దాఖలు చేశారు. కొత్త ఓటరు నమోదు కోసం దరఖాస్తు ఫారమ్‌లో పుట్టిన తేదీ, నివాస రుజువుగా ఆధార్‌ను ఉపయోగించడానికి పిటిషనర్ సవాల్ చేశారు. ఇది ఆధార్ చట్టం, 2016లోని సెక్షన్? 9, ప్రజాప్రాతినిధ్య చట్టం (ఆర్‌పీఏ)- 1950లోని సెక్షన్? 23(4), రాజ్యాంగంలోని ఆర్టికల్? 14కు విరుద్ధమని పేర్కొన్నారు.

**అక్రమ చొరబాటుదారులకు వరంగా మారింది!**

"ఆధార్ చట్టం, 2016లోని సెక్షన్ 9 చాలా స్పష్టంగా ఆధార్ అనేది పౌరసత్వం లేదా స్థానికతకు రుజువు కాదు అని చెబుతోంది. అలాగే 2023 ఆగస్టు 22 నాటి యూఐడీఏఐ నోటిఫికేషన్ కూడా ఆధార్ అనేది గుర్తింపునకు మాత్రమే రుజువు, పౌరసత్వం, చిరునామా, పుట్టిన తేదీకి కాదు అని స్పష్టం చేస్తోంది. అయినప్పటికీ పాఠశాల ప్రవేశాలు, ఆస్తి కొనుగోళ్లు, జనన ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సుల కోసం వయస్సు, పౌరసత్వం, స్థానికత రుజువుగా ఆధార్‌ను ఉపయోగిస్తున్నారు. అంతేకాదు కొత్త ఓటరు నమోదు దరఖాస్తు ఫారమ్ (ఫారమ్-6)లో పుట్టిన తేదీ, నివాస రుజువుగా కూడా వాడుతున్నారు. దీని వల్ల చొరబాటుదారులు, అక్రమ వలసదారులు ఆధార్?ను ఉపయోగించి వివిధ రకాల అధికార పత్రాలు పొందుతున్నారు" అని పిటిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఫారమ్-6 కింద చేస్తున్న వెరిఫికేషన్ విధానం చాలా లోపభూయిష్టంగా ఉందని, సరైన పత్రాలు లేని వ్యక్తులు కూడా ఓటర్ల డేటాబేస్?లో చేరిపోయే ప్రమాదం ఉందని పిటిషనర్ పేర్కొన్నారు. అందుకే ఎన్నికల ప్రక్రియలో ఉపయోగించే వెరిఫికేషన్ విధానాన్ని సమూలంగా పునర్వ్యవస్థీకరించాలని ఆయన కోరారు. ఈ సంస్కరణలను పర్యవేక్షించడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తితో పాటు, సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్ నిపుణులతో కూడిన హై-పవర్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**విదేశీయులు కూడా ఆధార్ పొందవచ్చు!**

ఆధార్ చట్టం ప్రకారం, విదేశీ పౌరులతో సహా దేశంలోని నివాసితులు అందరూ ఆధార్ కార్డు పొందే హక్కు ఉందని పిటిషనర్ అన్నారు. ఓ వ్యక్తి ఒక ఏడాదిలో 182 రోజులు భారతదేశంలో నివసిస్తే, ఆధార్ కార్డు పొందడానికి అర్హత వచ్చేస్తుందని ఆయన పేర్కొన్నారు. అద్దె ఒప్పందాలు, స్థానిక అధికారుల సిఫారసులు వంటి పత్రాల ఆధారంగా ఎన్‌రోల్మెంట్ కేంద్రాల నుంచి ఆధార్ పొందవచ్చని తెలిపారు. అందుకే ఈ లూప్? హోల్స్‌ను ఆసరాగా చేసుకొని అక్రమ వలసదారులు, చొరబాటుదారులు ఆధార్?ను సంపాదిస్తున్నారని, ఆ తర్వాత దానిని ఉపయోగించి ఓటరు గుర్తింపు కార్డుతో సహా ఇతర గుర్తింపు పత్రాలను కూడా సులభంగా పొందగలుగుతున్నారని తన పిటిషన్?లో పేర్కొన్నారు. కనుక ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 23(4) ప్రకారం, ఆధార్?ను కేవలం గుర్తింపును నిరూపించుకోవడానికి మాత్రమే ఉపయోగించాలని, వయస్సు, నివాసానికి రుజువుగా వాడకూడదని పిటిషనర్ పేర్కొన్నారు. ఆధార్ ఉపయోగించి దేశంలోకి చొరబడుతున్న అక్రమ వలసదారుల వల్ల ఎన్నికల్లో పారదర్శకత లేకుండా పోతోందని అన్నారు. జనాభా మార్పులు (డెమోగ్రాఫిక్ ఛేంజ్) వస్తున్నాయని, దేశ భద్రతకు తీవ్ర విఘాతం కలిగే అవకాశం ఉందని పిటిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు.

## ఫ్రాన్స్‌లో జీ7 సదస్సు.. కరచాలనం చేసుకున్న మోదీ, ట్రంప్

ఫ్రాన్స్‌లోని ఇవియాన్‌లో జరుగుతున్న జీ7 శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. మంగళవారం నిర్వహించిన కీలకమైన 'ఔట్‌రీచ్ సెషన్'లో భాగంగా ఆయన ప్రపంచ నేతలతో కలిసి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరస్పరం కరచాలనం చేసుకుని, ప్రత్యేకంగా చర్చించుకోవడం విశేషం. ఈ సదస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, రష్యా చమురుపై త్వరలోనే అమెరికా మళ్లీ ఆంక్షలు విధించే అవకాశం ఉందని సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌తో ఇటీవలే కుదిరిన ఒప్పందం కారణంగా హర్మూజ్ జలసంధి గుండా చమురు సరఫరా సులభతరమైందని, ఇది రష్యాపై కఠిన చర్యలు తీసుకునేందుకు వీలు కల్పిస్తుందని ఆయన వివరించారు. ఉక్రెయిన్‌పై దాడి నేపథ్యంలో మాస్కోపై ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచేందుకు జీ7 దేశాలు కొత్త మార్గాలను అన్వేషిస్తున్న తరుణంలో ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. సాధారణంగా జీ7 సభ్య దేశాలు, తాము ఆహ్వానించిన ఇతర దేశాల అధినేతలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో కలిసి ఈ ఔట్‌రీచ్ సెషన్‌ను నిర్వహిస్తాయి. ప్రపంచం ఎదుర్కొంటున్న కీలక ఆర్థిక, రాజకీయ సవాళ్లపై విస్తృతంగా చర్చించి, సరైన పరిష్కార మార్గాలను కనుగొనడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం.

## టెలిగ్రామ్‌పై కేంద్రం కీలక నిర్ణయం నీట్ పరీక్ష అయ్యే వరకు బ్యాన్

నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామ్?కు ముందు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పరీక్షల్లో అక్రమాలు, ప్రశ్నాపత్రం లీక్‌ల పేరుతో జరుగుతున్న మోసాలు, తప్పుడు ప్రచారాలను అరికట్టేందుకు మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్‌పై తాత్కాలిక ఆంక్షలు విధించింది. 2026 జూన్ 22 వరకు దేశంలో టెలిగ్రామ్ సేవల పరిమితం చేయాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ ఆదేశాలు జారీ చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) చేసిన సిఫార్సుల మేరకు, సమాచార సాంకేతిక చట్టం-2000లోని సెక్షన్ 69ఏ కింద ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. జూన్ 21న జరగనున్న నీట్ రీ-ఎగ్జామ్? రోజుతో పాటు ఆ తర్వాతి రోజు వరకు ఈ పరిమితులు అమల్లో ఉంటాయి. పరీక్షలు రాసే విద్యార్థులను మోసం చేస్తున్న గ్రూపులు టెలిగ్రామ్‌ను విస్తృతంగా ఉపయోగిస్తున్నాయని, అందుకే ఈ చర్యలు చేపట్టినట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. అయితే టెలిగ్రామ్‌లో ఇప్పటికే పంపిన సందేశాలను తర్వాత సవరించే సదుపాయాన్ని కూడా జూన్ 30 వరకు భారతదేశంలో నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. పరీక్ష ముగిసిన తర్వాత అసలు ప్రశ్నాపత్రాలను పాత సందేశాల్లో జతచేసి, అవి ముందుగానే లీక్ అయ్యాయని తప్పుడు ఆధారాలు సృష్టించే ఘటనలు ఇటీవల పెరిగినట్లు ఎన్‌టీఏ పేర్కొంది. ఈ ఫీచర్‌ను దుర్వినియోగం చేస్తూ కొందరు నిర్వాహకులు పరీక్ష అనంతరం అసలు ప్రశ్నాపత్రాన్ని పాత పోస్టుల్లో జతచేసి, వాటి స్క్రీన్‌షాట్లను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని తెలిపింది. టెలిగ్రామ్‌ను విద్య, ఉద్యోగ, వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించే లక్షలాది మంది వినియోగదారులకు ఈ నిర్ణయం కొంత అసౌకర్యం కలిగించవచ్చని ఎన్‌టీఏ అంగీకరించింది. అయితే పరీక్షల పారదర్శకత, భద్రత కోసం ఈ చర్యలు తప్పనిసరి అయ్యాయని తెలిపింది.

**జూన్ 21న రీ-ఎగ్జామ్**

దేశవ్యాప్తంగా మే 3న నిర్వహించిన నీట్-యూజీ 2026 పరీక్షలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు వెల్లువెత్తడంతో ఆ పరీక్షను రద్దు చేశారు. దీంతో లక్షలాది మంది వైద్య విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడింది. ఈ నేపథ్యంలో జూన్ 21న మళ్లీ పరీక్ష నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే రీ-ఎగ్జామ్ ప్రశ్నపత్రాల తయారీలో పాల్గొన్న నిపుణులను రహస్య ప్రదేశంలో లాక్‌డౌన్‌లో ఉంచినట్లు వార్తలు వచ్చాయి. అయినా సరే రీటెస్ట్ పేపర్ కూడా లీక్ అయిందంటూ వదంతులు వ్యాపించాయి. వాటిని ఇప్పటికే ఎన్‌టీఏ ఖండించింది. నీట్ రీ-ఎగ్జామ్? నిర్ణీత షెడ్యూల్ ప్రకారమే జూన్ 21న జరుగుతుందని స్పష్టం చేసింది. పరీక్షకు సంబంధించిన సమాచారం కోసం అధికారిక ఎన్‌టీఏ ప్రకటనలు, వెబ్‌సైట్‌ను మాత్రమే నమ్మాలని సూచించింది. ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతున్న తప్పుడు సమాచారాన్ని, పేపర్ లీక్ ప్రకటనలను పూర్తిగా విస్మరించాలని కోరింది.

## సంపాదకీయం

# శాంతి ..శాంతి.. శాంతి!

అమెరికా-ఇరాన్ మధ్య 100 రోజులకు పైగా సాగిన యుద్ధానికి తెరపడేందుకు పాకిస్తాన్, కతార్ మధ్యవర్తిత్వంలో అవగాహన పత్రం ఖరారైంది. జెనీవాలో అధికారిక సంతకం జరగనుంది. హర్మూజ్ జలసంధి తెరుచుకోనుందని ట్రంప్ ప్రకటించగా, లెబనాన్‌తో సహా అన్ని రంగాల్లో వెంటనే శాశ్వత కాల్పుల విరమణ అమలవుతుందని ఇరాన్ ప్రకటించింది. అయితే గాజాలో దాడులు ఆపకుండా, లెబనాన్‌లో సైన్యాన్ని ఉపసంహరించుకోబోమని నెతన్యాహు మొండికేయడంతో ఇజ్రాయెల్ వైఖరి శాంతి ప్రక్రియకు సవాలుగా మారింది. స్తంభింపజేసిన నిధుల విడుదలపై అమెరికా-ఇరాన్ మధ్య భిన్నవాదనలు కొనసాగుతుండటంతో ఒప్పందం అమలుపై సందేహాలూ లేకపోలేదు. పశ్చిమాసియాలో శాంతి నెలకొనాలంటే ఇరాన్‌తో ట్రంప్ చర్చలు, నెతన్యాహును కట్టడి చేయడం అనివార్యం!

పశ్చిమాసియా మహాఖండంలో నెలల తరబడి రగులుతున్న యుద్ధాగ్ని చివరకు చల్లారే సూచనలు కనిపిస్తున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య జరిగిన 100 రోజులకు పైగా నడిచిన యుద్ధానికి తెరపడేందుకు రెండు దేశాలూ ఒక అవగాహన పత్రంపై ఏకాభిప్రాయానికి వచ్చాయి. పాకిస్తాన్, కతార్ దేశాల మధ్యవర్తిత్వంలో సాధ్యమైన ఈ ఒప్పందం శుక్రవారం స్విట్జర్లాండ్‌లోని జెనీవా నగరంలో అధికారికంగా సంతకమవుతుంది. ఆ క్షణంలోనే హర్మూజ్ జలసంధి అధికారికంగా తెరచుకుంటుంది. ఈ జలసంధి ప్రపంచ చమురు సరఫరాకు జీవనాడి. అది విముక్తమైతే ఆసియా దేశాలకు అవిచ్ఛిన్నంగా చమురు, సహజవాయువు లభ్యమవుతాయి. అయితే ఈ శుభవార్త నిజంగా శాంతిగా పరిణమించాలంటే ఇంకా అనేక కీలకమైన సవాళ్ళను అధిగమించాల్సి ఉంది. ముఖ్యంగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తీరు, ఇరాన్ అణు ఆకాంక్షలు మరియు రెండువైపులా మధ్య ఆర్థిక అంచనాల్లో తీవ్రమైన అంతరాలు.. ఇవన్నీ శాంతి ప్రక్రియపై నీలినీడలను కప్పుతున్నాయి. విజ్ఞత గెలిచిందని ఆశించాలి, కానీ అప్రమత్తత తప్పనిసరి.!

ఈ ఒప్పందానికి వెనుక ఉన్న చరిత్ర సంక్లిష్టమైనది. అమెరికా మరియు ఇజ్రాయెల్ ఈ యుద్ధాన్ని ప్రారంభించాయి. ఇరాన్ అణు కార్యక్రమంపై బలప్రయోగం చేయాలని ట్రంప్ పాలన నిర్ణయించుకుంది. ప్రతిగా ఇరాన్ హర్మూజ్ జలసంధిని దిగ్బంధించింది. ఇప్పుడు 60 రోజుల కాలపరిమితిలో అనేక షరతులు నెరవేరాల్సి ఉంది. అయితే ఇప్పటికే రెండు దేశాల మధ్య ముఖ్యమైన అర్థం తేడాలు బహిర్గతమవుతున్నాయి. ఇరాన్ ఉప విదేశాంగమంత్రి కాజెమ్ ఘరీబాబాదీ అగ్రిమెంట్ అమలుకు అమెరికా ముందుగా స్తంభింపజేసిన ఇరాన్ నిధులను విడుదల చేయాల్సి ఉంటుందన్నారు. కానీ అమెరికా అధికారి దీన్ని ఖండిస్తూ ఇది "పర్ఫార్మెన్స్ ఆధారిత ఒప్పందం" అని, ఇరాన్ నిబద్ధత చూపితేనే నిధులు వదులుతామంటున్నారు. ఈ అంతరం చిన్నదిగా కనిపించినా, చర్చలు ముందుకు సాగకపోవడానికి ఇదే పెద్ద అవరోధం. ఇక అసలు సమస్య -ఇజ్రాయెల్ వైఖరి. ప్రధాని నెతన్యాహు ఈ ఒప్పందాన్ని నేరుగా ఆమోదించకుండా.. నేను, ట్రంప్ "ఎప్పుడూ ఒకే అభిప్రాయంలో ఉండము" అని వ్యాఖ్యానించారు. అంతేకాక ఇజ్రాయెల్ దక్షిణ లెబనాన్, గాజా లేదా సిరియా నుండి వైదొలగే ప్రసక్తే లేదంటున్నారు. అమెరికా-ఇరాన్ ఒప్పందం ఖరారవ్వడానికి కొన్ని గంటలముందే నెతన్యాహు, రక్షణమంత్రి ఇజ్రాయెల్ కాట్జ్.. హిజ్బుల్లా దాడులకు ప్రతిస్పందనగా బీరూత్‌లోని దాహియే ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకోమని సైన్యానికి ఆదేశాలిచ్చారు. గాజాలో యుద్ధవిరమణ ప్రకటించినా ఇజ్రాయెల్ దాడులతో మృతుల సంఖ్య 73,000 దాటిందని అధికారులు చెబుతున్నారు. ఇది ఒప్పందం సారాంశాన్నే ప్రశ్నార్థకం చేస్తుంది. ఇజ్రాయెల్ ప్రతిపక్ష నాయకుడు యాయిర్ లపిద్ -ఈ ఒప్పందం "ఇజ్రాయెల్ విదేశాంగ మరియు భద్రతా విధానంలో అత్యంత దిగ్భ్రాంతికరమైన వైఫల్యాలలో ఒకటి" అని నెతన్యాహుపై విమర్శలు చేశారు.

ఇరాన్ అణు కార్యక్రమం విషయంలోనూ అస్పష్టత తొలగిపోలేదు. ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్ అంతర్జాతీయ అణు పరిశీలకులు ఇరాన్‌లోకి తిరిగి అనుమతించబడతారని చెప్పారు, అయితే ఒప్పందం పేజీ ఒకటిన్నర మాత్రమే ఉందని, భవిష్యత్తు సాంకేతిక చర్చల్లో వివరాలు తేలతాయని పేర్కొన్నారు. అంటే కీలకమైన అణు నిరాయుధీకరణ అంశం ఇంకా అలా వేలాడుతూనే ఉంది. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమం, గల్ఫ్ దేశాలపై దాడులు, హిజ్బుల్లా-హమాస్ వంటి ప్రాక్సీ సంస్థలకు మద్దతు.. ఇవన్నీ ఎప్పటికైనా పూర్తి శాంతికి అవరోధంగా నిలుస్తాయి. భారతదేశం కూడా ఈ యుద్ధంలో ముగ్గురు నావికులను పోగొట్టుకుంది. హార్మూజ్ జలసంధి తెరుచుకోవడం భారత ఇంధన భద్రతకు ఎంతో కీలకం.

శాంతి ఒప్పందం విజయవంతంగా అమలు కావాలంటే అమెరికా రాష్ట్రపతి ట్రంప్ ముందు రెండు భారీ పరీక్షలు ఉన్నాయి. ఇరాన్‌ను ఒప్పించడంకంటే ఇజ్రాయెల్‌ను అదుపులో పెట్టడం మరింత కష్టం కావొచ్చు. ట్రంప్ శుక్రవారం జెనీవాకు వెళ్లడం తానే తిరస్కరించారు. బదులుగా ఉపాధ్యక్షుడు వాన్స్ సంతకాల వేడుకకు హాజరవుతారు. నెతన్యాహుపై ట్రంప్ "పిచ్చివాడు" అని ఫోన్‌లో అన్నట్లు వార్తలు వెలువడ్డాయి. ఇది ఇజ్రాయెల్-అమెరికా సంబంధాల్లో లోతైన ఉద్రిక్తతను సూచిస్తుంది. అయినా ట్రంప్ ఇప్పుడైనా నెతన్యాహుకు మేలుకొలుపు ఇవ్వడం ప్రారంభించారంటే అది శుభ పరిణామం. ఇజ్రాయెల్-లెబనాన్ యుద్ధవిరమణ అనేకసార్లు పొడగించబడింది. ఏప్రిల్ 16 నుండి ప్రారంభమైన కాల్పుల విరమణ మే 15న మరో 45 రోజులు పొడగించబడింది. ఈ నేపథ్యంలో నెతన్యాహు మళ్ళీ ఒప్పందాన్ని పణంగా పెడతారేమోనని ప్రపంచం ఆందోళనగా చూస్తుంది.

రష్యా అధ్యక్షుడు పుతిన్‌కూ ఈ సందేశం వర్తిస్తుంది. డ్రోన్ ఆయుధాలతో కూడిన అసమతుల్య యుద్ధంలో ఏ దేశమూ విజేత కాదు. తుది విజయం చర్చల మేజు వద్దే సాధ్యం. హమాస్, హిజ్బుల్లాలూ ఇప్పుడు ఆత్మపరీక్ష చేసుకోవాల్సిన తరుణం వచ్చింది. ఇకనైనా వినాశకరమైన హింసామార్గాన్ని విడనాడి నిర్మాణాత్మకమైన జీవన మార్గాలవైపు నడవాలి. జెనీవా సంతకం కేవలం ఒక కాగితపు ముక్క కాకూడదు. అది నిజంగా పశ్చిమాసియాలో మానవ జీవితాలకు భరోసా ఇచ్చే శాంతి ప్రస్థానానికి పునాది రాయిగా నిలవాలి. హర్మూజ్ జలసంధి నుండి గాజా వీధుల వరకూ, బీరూత్ నుండి తెహ్రాన్ వరకూ -మానవత్వం గెలవాలి, ఆయుధాలు చల్లారాలి!!

# ఏదీ.. ప్రజాస్వామ్యం ఎక్కడ?



నీట్ పేపర్ లీక్‌పై విద్యాశాఖ మంత్రి రాజీనామా డిమాండ్ చేస్తూ జైపూర్‌లో శాంతియుత నిరసన నిర్వహించిన కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేపై అజ్ఞాత దుండగులు దాడి చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తిపైనే చేసిన దాడిగా మారింది. పోలీసులు ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.

భారత రాజ్యాంగం పౌరులకు మాట్లాడే హక్కు, సభలు నిర్వహించే హక్కు, నిరసన తెలిపే హక్కు ప్రసాదించింది. ఈ హక్కులే ప్రజాస్వామ్యానికి వెన్నెముక. కానీ జూన్ 15, 2026న రాజస్థాన్ రాజధాని జైపూర్‌లోని శహీద్ స్మారక్ వద్ద జరిగిన సంఘటన రాజ్యాంగ స్ఫూర్తికే మచ్చ తెచ్చింది. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే జైపూర్‌లో శాంతియుతంగా నిరసన ప్రదర్శన నిర్వహిస్తుండగా.. అతని మీద అజ్ఞాత వ్యక్తులు దాడి చేసి చెంపదెబ్బలు కొట్టారు. ఈ నిరసన సీజేపీ జాతీయ ప్రచారంలో భాగంగా నిర్వహించబడింది. నీట్, సీబీఎస్ఈ, సీయూఈటీ, ఎస్ఎస్‌సీ పరీక్షల్లో జరిగిన అక్రమాలపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను డిమాండ్ చేస్తూ నిర్వహించిన శాంతిపూర్వక ఆందోళన ఇది.

దీప్కేపై జరిగిన దాడి ఒక వ్యక్తిపై దాడి మాత్రమే కాదు. అది ప్రజాస్వామ్య స్ఫూర్తిపై జరిగిన దాడి. కాక్రోచ్ జనతా పార్టీ 2026 మే 16న స్థాపించబడింది. భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నిరుద్యోగ యువతను "కాక్రోచ్‌లు, సమాజానికి పరాన్నజీవులు" అని వ్యాఖ్యానించడంతో దానికి నిరసనగా ఈ సంస్థ ఏర్పాటైంది. అవమానకరమైన పదాన్నే తమ ఆత్మగౌరవ చిహ్నంగా మలచుకుంటూ "మైన్ భీ కాక్రోచ్" అనే నినాదంతో దేశవ్యాప్తంగా యువత వేదికలకు తరలివచ్చింది. ఇది కేవలం ఒక సంస్థ ఆందోళన కాదు.. వ్యవస్థపట్ల వేలాది నిరుద్యోగ, నిరాశపడిన యువత గళం. ఆ గళాన్ని హింసతో అణచివేయాలని అనుకోవం.. ఇన్నాళ్లు మనం మాట్లాడుకుంటున్న భారత ప్రజాస్వామ్యమిదేనా? అన్న ప్రశ్న మరోసారి ఉద్భవిస్తోంది.

జైపూర్ దాడి నేపథ్యాన్ని అర్థం చేసుకోవాలంటే నీట్ కుంభకోణపు లోతులు తెలుసుకోవాలి. నీట్-యుజి 2026 పేపర్ లీక్ వివాదం మూలంగా దేశంలో అతిపెద్ద వైద్య ప్రవేశ పరీక్ష రద్దు కావడంతో 22 లక్షలకు పైగా అభ్యర్థులు అయోమయంలో చిక్కుకున్నారు. రాజస్థాన్‌లోని సీకర్‌లో కోచింగ్ తీసుకుంటున్న 23 ఏళ్ల కూలీ కొడుకు ప్రదీప్ మానిచ్.. పరీక్ష రద్దు వార్త విన్న వెంటనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని కుటుంబం భూమి అమ్ముకుని, అప్పులు చేసి కొడుకు చదువు కోసం ఖర్చు చేసింది. ఇది ఒంటరి విషాదం కాదు. నీట్-యుజి 2026 పరీక్ష రద్దు తర్వాత ఆత్మహత్య చేసుకున్న ఐదుగురు విద్యార్థుల న్యాయం కోసమే దీప్కే రాజీనామాను డిమాండ్ చేస్తున్నారు.

నీట్ వివాదం ఒంటరి సంక్షోభం కాదు. ఇది ఒక నిరంతర విఫలత నమూనా. 2024లో కూడా నీట్-యుజీలో పేపర్ లీక్ అభియోగాలు, గ్రేస్ మార్కుల వివాదం, అసాధారణంగా అధిక స్కోర్లు వివాదాలు సృష్టించాయి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పదేపదే భద్రతా వైఫల్యాల కేంద్రంగా మారుతోంది. విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఈ విషయంలో ప్రధానమంత్రి మోదీ మౌనం ఎందుకని నేరుగా ప్రశ్నిస్తూ, పేపర్ లీక్‌లు పదే పదే జరుగుతున్నా విద్యాశాఖ మంత్రి ఎందుకు రాజీనామా చేయడం లేదని నిలదీశారు. పేపర్ లీక్ మాఫియా దేశంలో యువత భవిష్యత్తును ధ్వంసం చేస్తుంటే వ్యవస్థ నిర్లక్ష్యంగా మిగిలిపోతోంది.

ఇంతటి అక్రమాలకు వ్యతిరేకంగా యువత శాంతియుతంగా గళమెత్తినప్పుడు వారికి జవాబు హింసతో ఇవ్వడం.. ఇది కేవలం చట్టవిరుద్ధ చర్య మాత్రమే కాదు, ప్రజాస్వామ్య నైతికతపై తీవ్రమైన దాడి. మద్దతుదారులు దీప్కేను భుజాలపై మోసుకెళ్తుండగా ఇద్దరు అజ్ఞాత వ్యక్తులు గుంపులో చొరబడి అతన్ని పట్టుకుని వేదికపై నుండి లాగి పదేపదే చెంపదెబ్బలు కొట్టారు. అయితే దీప్కే స్పందన ఆదర్శప్రాయమైనది. దాడి చేసిన వారిని ఎవరూ తిట్టొద్దని, వదిలేయాలని దీప్కే వేదికపైనే మద్దతుదారులను అభ్యర్థించారు. గాంధీ, అంబేద్కర్ మార్గంలో శాంతిని ఆయుధంగా చేసుకోవడం.. ఇది హింసకు నిజమైన సమాధానం.

దాడి వెనక ఉన్న రాజకీయ హస్తం గురించి సీజేపీ తీవ్రంగా అనుమానిస్తోంది. సీజేపీ అధికార ప్రతినిధి ఒక జాతీయ పార్టీకి చెందిన వ్యక్తులే ఈ దాడి చేశారని ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు మనీష్ సిసోడియా ఇది "పిరికిపంద చర్య" అని ఖండించారు. పోలీసులు ఆరుగురిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. అయితే అరెస్టులు జరిగాయంటే న్యాయం జరిగినట్టు కాదు. నిజంగా బాధ్యులెవరో, వారి వెనక రాజకీయ చేతులున్నాయా అని నిర్భయంగా దర్యాప్తు జరగాలి.

జైపూర్‌లో జరిగిన దాడి ఒక ఘటన మాత్రమే కాదు, అదొక సందేశం. "మీరు అడిగితే చితకబాదుతాం" అనే హెచ్చరిక! ప్రజాస్వామ్యంలో అధికారాన్ని ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉంది. ఆ హక్కును హింసతో అణచివేయాలనే ప్రయత్నం ప్రజాస్వామ్యానికి సంభవించే అత్యంత ప్రమాదకరమైన వ్యాధి. పేపర్ లీక్ మాఫియా యువత కలలను దోచుకుంటుంటే, అదే యువత న్యాయం కోసం గళమెత్తినప్పుడు వారిపై చేయి చేసుకోవడం.. రెండూ ఒకే నాణానికి రెండు వైపులు. నీట్-యుజి 2026, సీబీఎస్ఈ, సీయూఈటీ పరీక్షల్లో జరిగిన అక్రమాలు దేశ విద్యావ్యవస్థలో వ్యవస్థాగత వైఫల్యానికి నిదర్శనం. కోట్లాది విద్యార్థులు సంవత్సరాల కష్టాన్ని, కుటుంబాల మొత్తం సంపాదనను ఒక పరీక్ష కోసం ధారపోస్తారు. ఆ పరీక్ష తుపాకీ మందు వాసన కొట్టే భ్రష్టత్వానికి బలైపోవడం.. ఇది వ్యవస్థపై ప్రజల విశ్వాసానికే ఘోర ద్రోహం. ఒక కూలీ కొడుకు తన తల్లిదండ్రుల కలల కోసం జీవితాన్ని చాలించడం.. ఈ విషాదం కేవలం ఆ కుటుంబానికి మాత్రమే కాదు, మొత్తం దేశానికి నష్టం.

ప్రజాస్వామ్యం అంటే కేవలం ఐదేళ్ళకోసారి ఓటు వేయడం కాదు. ప్రజాస్వామ్యమంటే పాలకులను ప్రశ్నించగలగడం, జవాబుదారీగా ఉంచడం, నిరసనలు శాంతియుతంగా జరిగే వాతావరణం కల్పించడం. విద్యార్థుల న్యాయమైన గళాన్ని హింసతో అణచివేయాలని ప్రయత్నించే వ్యవస్థ. ఆ వ్యవస్థ ముందు తనకు తాను ఒక ప్రశ్న వేసుకోవాలి: "మేము నిజంగా ప్రజాస్వామ్యంలో జీవిస్తున్నామా?" అభిజిత్ దీప్కే తనపై పదిసార్లు దాడి చేసినా పోరాటం ఆపనని ప్రకటించారు. ఆ నిబద్ధత ముందు, ఆ ధైర్యం ముందు.. హింస ఎప్పటికీ విజయం సాధించలేదు. చరిత్ర ఎప్పుడూ గాంధీని గుర్తుపెట్టుకుంది, హంతకులను కాదు. న్యాయంగా జీవించాలని కోరుకునే యువత కలలు నిజమయ్యే రోజు వచ్చేంత వరకూ ఈ పోరాటం ఆగదు, ఆగకూడదు!! ■



# విలువలు తెలిస్తే.. నిర్ణయాలు సులువు

జీవితంలో లేదా వ్యాపారంలో సరైన నిర్ణయాలు తీసుకోవడం ఎప్పుడూ సవాలే. కానీ మన నైతిక విలువలు, సిద్ధాంతాలపై మనకు స్పష్టత ఉంటే ఎలాంటి కష్టమైన నిర్ణయమైనా చాలా సులభంగా తీసుకోవచ్చని ప్రముఖ వ్యాపారవేత్త రాయ్ ఈ డిస్నీ చెబుతున్నారు.

జీవితంలో ప్రతి ఒక్కరూ ఏదోక దశలో కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. అలాంటి సమయంలో మనకు సరైన దిశానిర్దేశం చేసే అద్భుతమైన సూక్తిని రాయ్ ఈ డిస్నీ అందించారు. వ్యక్తిగత జీవితంలోనైనా, వృత్తిపరమైన రంగంలోనైనా సరైన ప్రయాణాన్ని ఎంచుకోవడానికి ఈ సూత్రం ఎంతో ఉపయోగపడుతుంది.

**అసలు ఈ సూక్తి అంతరార్థం ఏమిటి?**

"మీ విలువలు మీకు స్పష్టంగా తెలిసినప్పుడు, నిర్ణయాలు తీసుకోవడం చాలా సులభం అవుతుంది" అని రాయ్ డిస్నీ పేర్కొన్నారు. ఈ మాటలు సమర్థవంతమైన నాయకత్వ లక్షణాలను, స్వీయ అవగాహనను ప్రతిబింబిస్తాయి. మన నైతిక విలువలు, నమ్మకాలపై మనకు పూర్తి స్పష్టత ఉన్నప్పుడు ఎలాంటి పరిస్థితుల్లోనైనా తడబడకుండా స్థిరంగా ఉండగలం. తాత్కాలిక లాభాలు, ఇతరుల ఒత్తిళ్లకు లొంగిపోకుండా సరైన మార్గాన్ని ఎంచుకోవడానికి ఈ సిద్ధాంతాలే తోడ్పడతాయి.

ఒక సమస్యకు స్పష్టమైన పరిష్కారం దొరకనప్పుడు, ఏది చేయాలో పాలుపోని స్థితిలో మన విలువలనేవి ఒక దిక్సూచిలా పనిచేస్తాయి. ఇది కేవలం వేగంగా నిర్ణయాలు తీసుకోవడం గురించి మాత్రమే కాదు, జీవితంలో నిజాయితీని, స్థిరత్వాన్ని కాపాడుకోవడం గురించి కూడా వివరిస్తుంది.

**ప్రస్తుత కాలంలో దీని ప్రాధాన్యత**

ప్రస్తుత డిజిటల్ యుగంలో మన చుట్టూ ఎన్నో రకాల అభిప్రాయాలు, గందరగోళాలు నెలకుంటున్నాయి. ఇలాంటి సమయంలో మనకు ఏది ముఖ్యం అనే స్పష్టత లేకపోతే తప్పుడు నిర్ణయాలు తీసుకునే ప్రమాదముంది.


కార్యాలయాల్లో నాయకులు తీసుకునే నిర్ణయాలు ఉద్యోగులు, కస్టమర్లపై తీవ్ర ప్రభావం చూపుతాయి. సంస్థ ఆశయాలు, విలువలు స్పష్టంగా ఉన్నప్పుడు దీర్ఘకాలిక వ్యూహాలను సులభంగా ఖరారు చేయవచ్చు. అటు కెరీర్ ఎంచుకునేటప్పుడు లేదా జీవితంలో పెద్ద మార్పులు వచ్చేటప్పుడు స్థిరమైన నమ్మకాలే మనల్ని సరైన మార్గంలో నడిపిస్తాయి. తద్వారా అనవసరపు ఆందోళనలు తగ్గి, లక్ష్యంపై దృష్టి పెట్టడం సాధ్యమవుతుంది.

**స్టీఫెన్ కోవే మాటల్లోనూ ఇదే భావన**

ప్రముఖ రచయిత స్టీఫెన్ కోవే కూడా సరిగ్గా ఇలాంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేశారు. "మీరు విజయమనే నిచ్చెన ఎక్కేటప్పుడు, అది సరైన గోడకే వేసి ఉందో లేదో ముందే చూసుకోండి" అని స్టీఫెన్ కోవే చెప్పారు. డిస్నీ మాటల లాగే, కోవే కూడా గమ్యాన్ని చేరుకోవడానికి ముందే మన ప్రాధాన్యతలను గుర్తించడం ఎంత అవసరమో గుర్తుచేశారు. సమాజం నిర్ణయించిన విజయాల కంటే, మన అంతరాత్మకు నచ్చిన నైతిక విలువలతో కూడిన విజయమే మనకు నిజమైన తృప్తిని ఇస్తుంది.

**నిత్య జీవితంలో ఎలా అన్వయించుకోవాలి?**

ఈ సూత్రాన్ని మన జీవితంలో అమలు చేయడం చాలా సులభం. మొదట నిజాయితీ, కరుణ, బాధ్యత, పట్టుదల వంటి వాటిలో మనకు అత్యంత ముఖ్యమైన కొన్ని ప్రధాన విలువలను గుర్తించాలి. ఒకసారి వాటిపై స్పష్టత వచ్చాక, ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఈ విలువల ఆధారంగానే అడుగులు వేయాలి. ఇలా చేయడం వల్ల మనపై మనకు నమ్మకం పెరుగుతుంది. ఇతరుల ఒత్తిళ్లకు లొంగిపోకుండా, తీసుకున్న నిర్ణయాలకు పూర్తి బాధ్యత వహించే ధైర్యం వస్తుంది.




విశ్రాంతి అనేది పని చేసినందుకు పొందే రివార్డు కాదు. నిద్ర, ఆహారం వలే శరీరానికి అది కనీస అవసరం. విశ్రాంతి లేకుండా నిరంతరం పని చేస్తే ఆలోచనా సామర్థ్యం, ఏకాగ్రత క్రమంగా క్షీణిస్తాయి. తప్పులు పెరుగుతాయి, సృజనాత్మకత అడుగంటిపోతుంది. అలసిన మెదడుతో పని చేయడం.. ఖాళీ ట్యాంక్‌తో కారు నడిపినట్లే. విశ్రాంతి అంటే సమయం వృథా కాదు, అది మీ మరుసటి పనికి పెట్టే అత్యుత్తమ పెట్టుబడి. నిలకడైన ప్రదర్శన కావాలంటే విశ్రాంతి తప్పనిసరి.

-మహాదేవ

**వింతల్లో వింతలు**

# సముద్రంపై తేలియాడే నగరం



సముద్రంపై తేలుతూ సాగే పూర్తి నగరాన్ని ఊహించగలమా. అమెరికన్ ఇంజినీర్ నార్మన్ నిక్సన్ 1990లలో కలగన్న ఈ స్వప్నం ఇప్పుడు నిజమయ్యే అవకాశం కనిపిస్తోంది. ఫ్రీడమ్ క్రూజ్ లైన్ ఇంటర్నేషనల్ సంస్థ సుమారు ఒక మైలు పొడవుండే "ఫ్రీడమ్ షిప్" నిర్మించబోతున్నట్టు ప్రకటించింది. ప్రపంచంలోనే అతిపెద్ద క్రూజ్ షిప్‌కంటే పది రెట్లు పెద్దదైన నౌకలో 50,000 శాశ్వత నివాసితులు, 10,000 సందర్శకులు, 20,000 సిబ్బంది కలిపి మొత్తం 80,000 మంది జీవించొచ్చు. ఆసుపత్రి, పాఠశాలలు, బ్యాంకులు, షాపింగ్ మాల్స్.. అన్నీ ఓడలోనే! అణుశక్తితో నడిచే ఈ తేలియాడే మహానగర నిర్మాణానికి 1,600 కోట్ల డాలర్లు అవసరం.

## స్పెయిన్‌ను వణికించి ఒక్క మ్యాచ్‌తో ఓవర్‌నైట్ స్టార్..

# 24 గంటల్లో 60 లక్షల మంది ఫ్యాన్స్



2026 ఫిఫా ప్రపంచకప్‌లో ఎవరూ ఊహించని ఒక అద్భుతం జరిగింది. ప్రపంచ ఫుట్‌బాల్‌లోనే అత్యంత బలమైన జట్లలో ఒకటైన మాజీ ఛాంపియన్ స్పెయిన్‌ను, టోర్నీలోకి అనామక జట్టుగా అడుగుపెట్టిన చిన్న దేశం కేప్ వర్దే (ఋఎశీ ఎవతీఎవ) 0-0 తో నిలువరించి అందరిని ఒక్కసారిగా షాక్‌కి గురిచేసింది. వరల్డ్ నెం 2 ర్యాంక్ ఉన్న దేశంతో మ్యాచ్ ఆడుతున్నాం అన్న భయం లేకుండా స్పానిష్ జట్టుకు చుక్కలు చూపించింది. అయితే ఈ చారిత్రాత్మక డ్రా వెనుక ఆ జట్టు 40 ఏళ్ల వెటరన్ గోల్ కీపర్ వోజిన్హా (జోసిమార్ జోస్ ఎవోరా డయాస్) చూపిన అసాధారణ పోరాటపటిమ ఉంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు కేవలం 50 వేల మంది ఇన్స్టాగ్రామ్ ఫాలోవర్లు మాత్రమే ఉన్న వోజిన్హా ఖాతాకు, మ్యాచ్ ముగిసిన 24 గంటల్లోనే ఏకంగా 6 మిలియన్ల (60 లక్షల) మంది కొత్త అభిమానులు వచ్చి చేరారంటే అతడు ఏ రేంజ్‌లో జట్టును ఆదుకున్నాడో అర్థం చేసుకోవచ్చు. కేప్ వర్దే దేశ మొత్తం జనాభా సుమారు 5.3 లక్షలు మాత్రమే కాగా, ఆ దేశ జనాభా కంటే పది రెట్లకు పైగా ఫాలోవర్లను సంపాదించుకుని అతను రాత్రికి రాత్రి గ్లోబల్ సోషల్ మీడియా స్టార్‌గా అవతరించాడు. ఇక ఈ మ్యాచ్‌లో స్పెయిన్ జట్టు పూర్తి ఆధిపత్యం చలాయిస్తూ ఏకంగా 27 సార్లు కేప్ వర్దే గోల్ పోస్ట్‌పై దాడులు చేసింది. అయితే ప్రపంచ స్థాయి స్టార్ ఆటగాళ్లు కొట్టిన ప్రమాదకరమైన షాట్లను వోజిన్హా గోడలా అడ్డుకున్నాడు. ముఖ్యంగా మ్యాచ్ చివరి నిమిషాల్లో ఫెర్రాన్ టోరెస్, ఐమెరిక్ లాపోర్టేలు చేసిన గోల్ ప్రయత్నాలను అతను ఒంటిచేత్తో తిప్పికొట్టిన తీరు అభిమానులను ఫిదా చేసింది. మొత్తం 8 అద్భుతమైన సేవ్స్‌తో స్పెయిన్‌కు చుక్కలు చూపించిన వోజిన్హా, ప్రపంచకప్ అరంగేట్రం మ్యాచ్‌లో ప్రత్యర్థికి ఒక్క గోల్ కూడా ఇవ్వకుండా రికార్డు సృష్టించిన అత్యంత వృద్ధ గోల్ కీపర్‌గా చరిత్రకెక్కాడు. అతని ఈ అసమాన ప్రదర్శనకు గాను 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. మరోవైపు మ్యాచ్ ముగిసిన వెంటనే వోజిన్హా మైదానంలోనే మోకాళ్లపై కూలబడి ఎమోషనల్ అవుతూ కన్నీరు పెట్టుకున్న దృశ్యాలు అందరినీ కదిలించాయి. తన కన్నీళ్ల వెనుక ఉన్న బాధను పంచుకుంటూ, తాను చిన్నప్పుడు తాతయ్య, అమ్మమ్మల వద్ద పెరిగానని, తన జీవితంలో సర్వస్వమైన వారు ఈ చారిత్రాత్మక క్షణాన్ని చూడటానికి ఇప్పుడు బతికి లేరని ఆవేదన వ్యక్తం చేశాడు. అంతేకాకుండా, అమెరికా కఠినమైన వీసా నిబంధనలు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా తన తల్లి కూడా ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూడటానికి స్టేడియానికి రాలేకపోయిందని, తన జీవితకాల స్వప్నం నెరవేరిన వేళ వారు పక్కన లేకపోవడం బాధగా ఉన్నప్పటికీ, తన దేశానికి ఈ గౌరవం తెచ్చిపెట్టడం గర్వంగా ఉందంటూ భావోద్వేగానికి గురయ్యాడు.

## తన పేరుతో ఉన్న ఎఫ్‌బీ పేజీపై సౌరవ్ గంగూలీ ఫిర్యాదు

**కోల్‌కతా:** భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, బెంగాల్ క్రికెట్ సంఘం అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ ఇవాళ కోల్‌కతా పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన పేరుతో ఫేస్‌బుక్ పేజీని ఆపరేట్ చేసి.. తన ప్రతిష్టను దిగజార్చుతున్నట్లు ఆయన ఆరోపించారు. సౌరవ గంగూలీ ఫ్యాన్స్ అన్న సోషల్ మీడియా పేజీలో తనకు సంబంధం లేకుండానే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్పోర్ట్స్‌వికీ అనే మరో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌పై కూడా సౌరవ్ గంగూలీ ఫిర్యాదు చేశారు. థాకుర్‌పుకుర్ పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తన ప్రతిష్టను కళంకం చేసే రీతిలో ఫేస్‌బుక్ పేజీలో నిరంతరం పోస్టులు చేస్తున్నారని, ప్రజల్లో తన పట్ల నెగటివ్ భావన వచ్చేలా ప్రవర్తిస్తున్నారని గంగూలీ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను పబ్లిక్ ఫిగర్ కావడం వల్ల సమస్య మరింత పెరుగుతోందని, కానీ తప్పుడు విషయాలను వ్యాప్తి చేస్తున్నారని, అభ్యంతరకర, డ్యామేజింగ్ కంటెంట్‌ను ప్రచారం చేస్తున్నారని, తన గౌరవాన్ని భంగపరిచే రీతిలో వ్యవహరిస్తున్నారని, ఈ నేపథ్యంలో కఠినన న్యాయపరమైన చర్య తీసుకోవాలని గంగూలీ తన ఫిర్యాదులో కోరారు. సౌరవ్ గంగూలీ ఫ్యాన్స్ పేరుతో ఫేస్‌బుక్ పేజీని ఆపరేట్ చేస్తున్నవారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## స్పోర్ట్స్

## జపాన్‌పై సూపర్ విక్టరీ.. నేషన్స్ కప్ సెమీఫైనల్లో టీమిండియా..!



ఎఫ్ఐహెచ్ నేషన్స్ కప్‌లో భారత మహిళల హాకీ జట్టు అజేయంగా దూసుకెళుతోంది. ఆక్లాండ్ వేదికగా మంగళవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో జపాన్‌పై కాస్త కష్టపడి గెలిచిన టీమిండియా సెమీఫైనల్ చేరుకుంది. తద్వారా సలీమా టెటె సారథ్యంలోని భారత్ గ్రూప్ ఏ నుంచి సెమీస్ బెర్తు దక్కించుకుంది. న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో జరుగుతున్న ఎఫ్ఐహెచ్ నేషన్స్ కప్‌లో భారత జట్టు గొప్పగా ఆడుతోంది. జపాన్ రూపంలో క్వార్టర్ ఫైనల్లో కఠినమైన ప్రత్యర్థికి ఎదురైనప్పటికీ 2-1తో టీమిండియా గెలుపొందింది. కెప్టెన్ సలీమా టీటె, ఫార్వార్డ్ లల్‌ర్మెసియామి చెరొక గోల్ చేయడంతో జపాన్‌కు ఓటమి తప్పలేదు. మూడో అర్ధ భాగంలో 33వ నిమిషంలో సలీమ, 49వ నిమిషంలో లల్‌రెస్మియామి గోల్ చేయడంతో భారత్ ఆధిక్యం 2-1కు చేరింది. తద్వారా ఆరు పాయింట్లో గ్రూప్ ఏ నుంచి అగ్రస్థానంలో నిలిచిన టీమిండియా సెమీస్ బెర్తు పట్టేసింది. అంతేకాదు వచ్చే ఏడాది జరుగబోయే ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్‌కు టీమిండియా అర్హత సాధించింది.



'క్యాజువల్ గ్లామ్' లుక్‌లో మెరిసిపోతున్న ఐశ్వర్య రాజేష్ - రిలాక్స్‌డ్ అండ్ చిక్ శైలిలో సత్తా చాటుతున్న నటి

# మరో క్యాచీ టైటిల్ ను పట్టేసిన శ్రీవిష్ణు



తెలుగు సినీ పరిశ్రమలో కంటెంట్‌కు ప్రాధాన్యత ఇచ్చే హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న శ్రీవిష్ణు ప్రస్తుతం మరో ఆసక్తికర ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. సామజవరగమన వంటి సూపర్ హిట్ సినిమాను అందించిన డైరెక్టర్ రామ్ అబ్బరాజుతో ఆయన మరోసారి చేతులు కలపడం ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది.తాజాగా ఈ సినిమాకు ఫ్యామిలీ ప్యాక్ అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ టైటిల్ బయటికి వచ్చినప్పటి నుంచే సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ కనిపిస్తోంది. ముఖ్యంగా అటు ఫ్యామిలీ ఆడియన్స్ ను, ఇటు యూత్ ను టార్గెట్ చేస్తూ, ఎంటర్టైన్మెంట్ మరియు ఎమోషన్స్ ను కలగలిపే కథతో ఈ సినిమా రూపొందనున్నట్లు తెలుస్తోంది. టైటిల్ వినగానే ఇది పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అనే భావన కలుగుతుండటంతో సినిమాపై సహజంగానే ఆసక్తి పెరిగింది.శ్రీవిష్ణు కెరీర్‌ను గమనిస్తే సరైన కథలు, కొత్త కాన్సెప్టులు ఎంచుకోవడమే అతని బలం. అదే విధంగా రామ్ అబ్బరాజు కూడా కామెడీని కుటుంబ కథలతో మేళవించి ప్రేక్షకులను ఆకట్టుకునే డైరెక్టర్ గా పేరు సంపాదించుకున్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన సామజవరగమన సినిమా ఎలాంటి భారీ అంచనాలు లేకుండానే విడుదలై బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేసింది. తక్కువ బడ్జెట్‌తో రూపొందిన ఆ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌ను విశేషంగా ఆకట్టుకుని కల్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా నిలిచింది. ఆ తర్వాత రామ్ అబ్బరాజు తెరకెక్కించిన నారీ నారీ నడుమ మురారి కూడా సంక్రాంతి సీజన్‌లో మంచి విజయాన్ని అందుకోవడంతో ఆయన సినిమాపై ఆడియన్స్ కు మరింత నమ్మకం ఏర్పడింది. వరుస సక్సెస్‌ల తర్వాత ఆయన మళ్లీ శ్రీవిష్ణుతో సినిమా చేయడం, పైగా ఫ్యామిలీ ప్యాక్ వంటి గుర్తుండిపోయే టైటిల్‌ను ఎంపిక చేయడం ప్రాజెక్ట్‌కు అదనపు ఆకర్షణగా మారింది.ప్రస్తుతం టాలీవుడ్‌లో టైటిల్ కూడా సినిమాకు తొలి ప్రమోషన్‌గా మారిపోయిన పరిస్థితి కనిపిస్తోంది. ఆ విషయంలో శ్రీవిష్ణు టీమ్ సరైన నిర్ణయం తీసుకున్నట్లు సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఫ్యామిలీ ప్యాక్ అనే పేరు వినగానే అందరికీ సులభంగా గుర్తుండిపోవడంతో పాటు సినిమాలో ఎంటర్టైన్మెంట్ గ్యారెంటీ అనే సంకేతాన్ని ఇస్తోంది. శ్రీవిష్ణు గత కొన్నేళ్లుగా ప్రేక్షకుల అభిరుచిని అర్థం చేసుకుని కథలను ఎంచుకుంటున్న తీరు కూడా ఈ ప్రాజెక్ట్‌పై నమ్మకాన్ని పెంచుతోంది. ఇక రామ్ అబ్బరాజు తన గత రెండు సినిమాలతో ఫ్యామిలీ ఆడియన్స్ నాడిని బలంగా పట్టుకున్న డైరెక్టర్ గా నిరూపించుకోవడంతో ఈ కాంబినేషన్ నుంచి మరో విజయవంతమైన ఎంటర్‌టైనర్ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. షూటింగ్ ప్రారంభానికి ముందే టైటిల్‌తోనే చర్చల్లోకి వచ్చిన ఫ్యామిలీ ప్యాక్ రాబోయే రోజుల్లో టాలీవుడ్‌లో అత్యంత ఆసక్తికర మైన ఫ్యామిలీ ఎంటర్‌టై నర్లలో ఒకటిగా నిలిచే అవకాశం ఉందని సినీ వర్గాలు అభిప్రాయపడు తున్నాయి.



దివి వద్య సొగసైన మెరుపు: కొత్త ఫోటోషూట్‌లో పింక్ లేస్ దుస్తుల్లో అద్భుతమైన రూపం

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com